(iii) Neither the Acquirer, nor its directors, promoters or key managerial employees (if any) are categorized as a wilful defaulter by any bank or financial institution or consortium thereof, in accordance with the guidelines on wilful defaulters issued by the RBI, in terms of Regulation 2(1)(ze) of the SEBI (SAST) Regulations. Please refer to paragraph 3.1.19 on page 29 of the LOF for further details.

(iv) Neither the Acquirer nor its directors, promoters or key managerial employees (if any) are categorized/declared as a fugitive economic offender under Section 12 of the Fugitive Economic Offenders Act, 2018 (17 of 2018), in terms of Regulation 2(1)(ja) of the SEBI (SAST) Regulations. Please refer to paragraph 3.1.20 on page 29 of the LOF for further details.

(v) There are no directions subsisting or proceedings pending under SEBI Act, 1992 and regulations made thereunder, also by any other Regulator i.e., by SEBI, Stock Exchanges, and the RBI against the Acquirer and its directors and promoters, and the Manager to the Offer. Please refer to paragraph 3.1.18 on page 28 of the LOF for further details.

(vi) Neither the Target Company nor the Manager have received any complaint in relation to the Open Offer or the valuation. Please refer to paragraph 4.10 on page 38 of the LOF for further details.

(vii) There are no directions subsisting or proceedings pending under SEBI Act, 1992 and regulations made thereunder, also by any other Regulator i.e., by SEBI, Stock Exchanges, and the RBI against the Target Company and its directors and promoters. Please refer to paragraph 4.11 on page 38 of the LOF for further details.

(viii) The Target Company has confirmed that there have been no instances of non-compliances or delayed compliances with Regulations 29, 30, and 31 of the SEBI (SAST) Regulations, 2011. Please refer to paragraph 4.14 on page 38 of the LOF for further details.

(ix) The LOF has been updated to reflect the penalties levied by SEBI / RBI or other regulator against the Manager to the Open Offer, for the past eight financial years, as follows:

*"3.1.21: No penalties have been levied by SEBI / RBI or other regulator against the Manager to the Open Offer, for the past eight financial years, other than as mentioned below:*

| *Sr. No.* | *Details of the Show Cause Notices issued by SEBI* | *SEBI Observations/ Alleged Violations* | *Status Update* |
|---|---|---|---|
| *1* | *Show Cause Notice no. EAD-6/AK/VS/ 24168/2013 dated September 20, 2013 in the matter of initial public offer of Electrosteel Steels Limited. The show cause notice was sent to the other two BRLMs also.* | *The initial rejection of the application for allocation of an iron ore mine to the promoter of the issuer company was not disclosed in the prospectus.* <br> *SEBI construed that the non disclosure of the information made the prospectus misleading.* | *After consultation with the legal counsel, the BRLMs filed their reply and attended to the show cause notice. A number of correspondences and personal hearings with SEBI were also done.* <br> *On March 31, 2016 the Adjudicating Officer of SEBI has passed an Order penalising all the three BRLMs for an aggregate amount of Rupees One crore. On May 19, 2016 all the three BRLMs, through their lawyer, have appealed to Securities Appellate Tribunal (SAT) against the Order of the Adjudicating Officer.* <br> *On November 14, 2019 the Securities Appellate Tribunal has partly allowed our appeal against the order of the Adjudicating Officer in the matter of the IPO of Electrosteel Steels Limited and reduced the penalty from Rs. 1 Crore to Rs. 50 Lakhs.* <br> *The penalty has been paid jointly and equally by the three BRLMs."* |

Please refer to paragraph 3.1.21 on page 29 of the LOF for further details.

(x) The LOF has been updated to reflect the penalties levied by SEBI / RBI or other regulator against the Target Company and its directors and promoters, for the past eight financial years, as follows:

*"4.13: The Target Company received an email from BSE dated January 25, 2023 observing non-compliance of Regulation 57(4) of the SEBI (LODR) Regulations due to non-submission of details of payable interest/dividend/principal obligations. BSE imposed a fine of INR 1,180 (Rupees One Thousand One Hundred and Eighty only) on the Target Company, which has been paid. Other than as stated above, the Target Company has confirmed that, no penalties have been levied by SEBI/RBI or other regulator against the Target Company, its promoters and directors for the past eight financial years."*

Please refer to paragraph 4.13 on page 38 of the LOF for further details.

(xi) The LOF has been updated to include details of penalties levied by SEBI / RBI or other regulator against the Acquirer and its directors and promoters, for the past eight financial years and details of the Acquirer's compliance with SEBI (LODR) Regulations and the provisions of the listing agreement, as follows:

*"3.1.22: Other than as described in Paragraph 3.1.23 below, no penalties have been levied by SEBI / RBI or other regulator against the Acquirer and its directors and promoters, for the past eight financial years.*

*3.1.23: The Acquirer received a letter from the NSE and an email from BSE, both dated August 21, 2023 observing that the Acquirer had delayed compliance with Regulation 6(1) of the SEBI (LODR) Regulations i.e., the requirement to appoint a qualified company secretary as the compliance officer, for a period of 16 days, and the Stock Exchanges each imposed a fine of INR 16,000 (Rupees Sixteen Thousand only) on the Acquirer for the same. In this regard, the Acquirer has made an application to the Stock Exchanges dated August 29, 2023, setting out the reasons for the delayed compliance and seeking a waiver of the fine imposed. Other than as described above, the Acquirer hereby confirms that it is in compliance with the provisions of the listing agreement entered into with the Stock Exchanges as well as the provisions of the SEBI (LODR) Regulations."*

Please refer to paragraphs 3.1.22 and 3.1.23 on page 29 of the LOF for further details.

(xii) The LOF has been updated to clarify that prior to the Closing of the SPA as described in Paragraph 2.1.10 of the LOF, the Acquirer neither held any Equity Shares in the Target Company nor had it ever made any acquisition of Equity Shares of the Target Company, and therefore compliances under Regulations 29, 30 and 31 of the SEBI (SAST) Regulations were not applicable to the Acquirer. Please refer to paragraph 3.1.24 on page 29 of the LOF for further details.

d. The LOF has been updated with a brief description of the contingent liabilities of the Acquirer as at March 31, 2023 and the sum total of the same. Please refer to paragraph 3.1.26 on page 31 of the LOF for further details.

e. The LOF has been updated to clarify that the intention of the Sellers to de-classify themselves as part of the promoter/promoter group of the Target Company shall be subject to applicable conditions, including Regulation 31A of the SEBI (LODR) Regulations. Please refer to Note 3 of the table on pre and post-offer shareholding pattern of the Target Company under paragraph 4.20 on page 42 of the LOF for further details.

f. The LOF has been updated to simplify the references made to the definitions under the SPA under paragraphs 2.1.2(iv) and 2.1.2(v) on pages 17 and 18 of the LOF.

g. The LOF has been updated with the timeline for compliance of minimum public shareholding i.e; a maximum period of 12 (twelve) months from the date of fall of the Target Company's public shareholding below the minimum public shareholding requirement, at all relevant places. Please refer to paragraph 2.6 under "Risk factors relating to the Acquirer" under the "Risk Factors" section on page 9 of the LOF, paragraph 2.2.17 under sub-point 2.2 *(Details of the Proposed Offer)* under Point 2 *(Details of the Offer)* on page 21 of the LOF, and Note 6 to the table on pre and post-offer shareholding pattern of the Target Company under paragraph 4.20 under Point 4 *(Background of Target Company)* on page 42 of the LOF for further details.

h. The LOF has been updated to reflect that Mr. Maheswar Sahu, Independent Director on the Board of the Acquirer, holds independent directorship in nine companies. Please refer to paragraph 3.1.14 under sub-point 3.1 *(Ambuja Cements Limited ("**Acquirer**"))* under Point 3 *(Background of the Offer)* on page 26 of the LOF for further details.

i. The LOF has been updated to reflect details of the change in financial year of the Acquirer. Please refer to the notes under the "Profit & Loss Statement" table under paragraph 3.1.25 on page 30 of the LOF for further details.

**8. Statutory and other approvals:**

To the best of the knowledge of the Acquirer, there are no statutory approval(s) required for the consummation of this Open Offer. However, if any statutory or governmental approval(s) are required or become applicable at a later date before closure of the Tendering Period, the Open Offer would also be subject to such statutory or other governmental approval(s) being obtained. In terms of Regulation 23(1) of the SEBI SAST Regulations, in the event that approvals which become applicable prior to completion of the Open Offer are not received, for reasons outside the reasonable control of the Acquirer, then the Acquirer shall have the right to withdraw the Open Offer. In the event of such a withdrawal of the Open Offer, the Acquirer (through the Manager) shall, within 2 (Two) Working Days of such withdrawal, make an announcement of such withdrawal stating the grounds for the withdrawal in accordance with Regulation 23(2) of the SEBI (SAST) Regulations. Where the statutory approval(s) extend to some but not all Public Shareholders, the Acquirer shall have the option to make payment to Public Shareholders in respect of whom no statutory approval(s) are required in order to complete this Open Offer.

**9. Revised Schedule of Major Activities:**

The revised schedule of major activities pertaining to the Offer is set out below:

| Sr. No | Activities | Original Schedule of Activities (Day and Date) | Revised Schedule of Activities (Day and Date) |
|---|---|---|---|
| 1 | Issue of Public Announcement | Thursday, August 03, 2023 | Thursday, August 03, 2023 |
| 2 | Publication of the Detailed Public Statement in newspapers | Thursday, August 10, 2023 | Thursday, August 10, 2023 |
| 3 | Last date for filing of the draft letter of offer with SEBI | Monday, August 21, 2023 | Monday, August 21, 2023 |
| 4 | Last date for public announcement for competing offer(s) | Monday, September 04, 2023 | Monday, September 04, 2023[@] |
| 5 | Last date for receipt of SEBI observations on the Draft Letter of Offer (in the event SEBI has not sought clarifications or additional information from the Manager to the Offer) | Monday, September 11, 2023 | Thursday, December 28, 2023** |
| 6 | Identified Date* for determining shareholders to whom LOF shall be sent | Wednesday, September 13, 2023 | Monday, January 01, 2024 |
| 7 | Last date by which the Letter of Offer is to be dispatched to the Public Shareholders whose names appear on the register of members on the Identified Date | Thursday, September 21, 2023 | Monday, January 08, 2024 |
| 8 | Last Date by which the committee of the independent directors of the Target Company shall give its recommendation to the Public Shareholders for this Open Offer | Tuesday, September 26, 2023 | Thursday, January 11, 2024 |
| 9 | Last date for upward revision of the Offer Price/ the size of the Open Offer | Tuesday, September 26, 2023 | Thursday, January 11, 2024 |
| 10 | Date of publication of opening of Open Offer public announcement in the newspapers in which the DPS has been published | Wednesday, September 27, 2023 | Friday, January 12, 2024 |
| 11 | Date of commencement of the Tendering Period ("**Offer Opening Date**") | Friday, September 29, 2023 | Monday, January 15, 2024 |
| 12 | Date of closure of the Tendering Period ("**Offer Closing Date**") | Friday, October 13, 2023 | Monday, January 29, 2024 |
| 13 | Last date of communicating the rejection/ acceptance and completion of payment of consideration or return of Equity Shares to the Public Shareholders | Monday, October 30, 2023 | Monday, February 12, 2024 |
| 14 | Last date for publication of post-Open Offer public announcement in the newspapers in which this Detailed Public Statement was published | Monday, November 06, 2023 | Tuesday, February 20, 2024 |
| 15 | Last date for filing the post Offer report with SEBI | Monday, November 06, 2023 | Tuesday, February 20, 2024 |

** The Identified Date is only for the purpose of determining the Public Shareholders as on such date to whom the Letter of Offer would be sent in accordance with the SEBI (SAST) Regulations. It is clarified that all Public Shareholders (i.e., holders (registered or unregistered) of Equity Shares (except the Acquirer, Sellers and persons deemed to be acting in concert with parties to the SPA)) are eligible to participate in the Offer any time during the Tendering Period.*

*[@] There has been no competing offer.*

***Actual date of receipt of SEBI observations.*

*Note: The above timelines are indicative (prepared on the basis of timelines provided under the SEBI (SAST) Regulations). To clarify, the actions set out above may be completed prior to their corresponding dates subject to compliance with the SEBI (SAST) Regulations.*

**10. Other Information:**

10.1. In relation to the disclosures relating to the Target Company and the Sellers, the Acquirer has relied on the information provided by the Target Company and the Sellers or as available in public domain and has not independently verified the accuracy of details of the Target Company or the Seller. Subject to the aforesaid, the Acquirer and its directors, severally and jointly, accept full responsibility for the information contained in this Pre-Offer Advertisement cum Corrigendum and also for the obligations of the Acquirer as laid down in the SEBI (SAST) Regulations. The Acquirer would be responsible to ensure compliance with the SEBI (SAST) Regulations.

10.2. All references to "Rs." or "INR" are references to the Indian Rupee(s).

**11.** This Pre-Offer Advertisement cum Corrigendum would also be available on SEBI's website at www.sebi.gov.in.

**ISSUED ON BEHALF OF THE ACQUIRER BY MANAGER TO THE OPEN OFFER**

**MANAGER TO THE OPEN OFFER**

SBICAPS
Complete Investment Banking Solutions

**SBI Capital Markets Limited**
Unit No. 1501, 15th Floor, A & B Wing,
Parinee Crescenzo Building,
Plot C-38, G Block, Bandra Kurla Complex,
Bandra (East), Mumbai – 400 051, Maharashtra, India
**Tel. No.:** +91 22 4006 9807
**Website:** www.sbicaps.com
**Email ID:** sanghi.openoffer@sbicaps.com
**Contact Person:** Janardhan Wagle / Sambit Rath / Karan Savardekar
**SEBI Registration Number:** INM000003531

**REGISTRAR TO THE OPEN OFFER**

LINKIntime

**Link Intime India Private Limited**
C 101, 247 Park, Lal Bahadur Shastri Marg, Vikhroli (West),
Mumbai - 400083, Maharashtra, India
**Tel:** +91 810 811 4949
**Fax:** +91 22 4918 6195
**E-mail:** sanghi.offer2023@linkintime.co.in
**Contact Person:** Pradnya Karanjekar
**Website:** www.linkintime.co.in
**SEBI Registration No.:** INR000004058

Place: Mumbai
Date: January 11, 2024

2

Adfactors 513


# ఓటమిపై పోస్ట్‌మార్టం

● అసెంబ్లీ వారీగా సమీక్షించనున్న కేసీఆర్ ● ఆరోగ్యం కుదుట పడిన తర్వాత పార్టీ కార్యక్రమాలపై ఫోకస్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఓటమిపై భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో సమీక్షలు నిర్వహించనున్నారు. 2023 నవంబర్ మాసంలో జరిగిన తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అధికారాన్ని కోల్పోయింది.ఆ పార్టీ కేవలం 39 అసెంబ్లీ స్థానాల్లోనే విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 64 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో దాదాపుగా తొమ్మిదిన్నర ఏళ్ల పాటు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉంది. తొలిసారిగా తెలంగాణలో బీఆర్ఎస్ అధికారానికి దూరమైంది. బీఆర్ఎస్ కేవలం 39 స్థానాలకే పరిమితమైంది. రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సమీక్ష నిర్వహించనున్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ ఓటమికి గల కారణాలపై కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సహా సీనియర్ నేతలు సమీక్షలు నిర్వహిస్తున్నారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు 63 స్థానాలు దక్కాయి. 2018లో జరిగిన ఎన్నికల్లో 88 అసెంబ్లీ స్థానాల్లో ఆ పార్టీ విజయం సాధించింది. కానీ, 2023లో బీఆర్ఎస్ కు కేవలం 39 సీట్లు మాత్రమే దక్కాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఓట్ల తేడా రెండు శాతం లోపుగానే ఉంది. కానీ బీఆర్ఎస్ అధికారానికి దూరమైంది. రాష్ట్రంలో ఓటమికి గల



కారణాలపై బీఆర్ఎస్ నాయకత్వం సమీక్షలు నిర్వహించనుంది. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటమికి గల కారణాలపై ఆ పార్టీ నాయకత్వం ఫోకస్ పెట్టింది. ఏ కారణాలు ఓటమికి దారి తీశాయనే విషయమై పార్టీ నాయకత్వం సమీక్షలు నిర్వహించనుంది. హిప్ రీప్లేస్ మెంట్ సర్జరీ తర్వాత కేసీఆర్ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కేసీఆర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఫిబ్రవరి మాసంలో పార్టీ కార్యక్రమాల్లో కేసీఆర్ పాల్గొంటారని నేతలు చెబుతున్నారు. పార్లమెంటరీ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు పూర్తి కాగానే అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తుంది. ఈ సమీక్షలు పూర్తన తర్వాత కేసీఆర్ జిల్లాల్లో పర్యటనలు చేయనున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ క్యాడర్ ను సన్నద్ధం చేయడానికి జిల్లాల్లో కేసీఆర్ పర్యటించనున్నారు.

# అమిత్ షా సీరియస్

## తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కమలనాథుల తీరు మారడం లేదా?. ఎవరి దారి వారిదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారా?. పార్టీ పెద్దలు వచ్చినప్పుడే కలిసికట్టుగా కనిపిస్తున్నారా?. బీజేపీ సమన్వయలేమి సమస్యను అధిగమించడం కష్టమేనా?. తెలంగాణ కాషాయదళంలో ఏం జరుగుతోంది?. అధిష్టానానికి అందిన రిపోర్ట్లో ఏముంది. తెలంగాణ కాషాయ పార్టీ పార్లమెంట్ ఎన్నికల పోరుకు సిద్ధమవుతోంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల రాష్ట్ర పార్టీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ బీజేపీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నేతల మధ్య సమన్వయలోపం. దీనిపై పార్టీ అగ్రనేతలు చాలా సీరియస్గా ఉన్నారు. పార్టీలో గ్రూపులుగా విడిపోయి ఆధిపత్య పోరుకు దిగడంపై స్వయంగా అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్.. మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

ఇద్దరికి అమిత్ షా.. స్పెషల్ క్లాస్ తీసుకున్నా తీరు మాత్రం మారలేదు. సోషల్ మీడియాతో ఇద్దరు నేతల మధ్య వార్ ముదిరింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరి నేతల మధ్య విబేధాలు.. రాష్ట్ర పార్టీకి డిస్ట్రబెన్సా మారాయి. ఇక పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మరో జాతీయ నేత మురళీధర్ రావు పార్టీ కార్యక్రమాలకు వచ్చామా? వెళ్లిపోయామా? అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. రాష్ట్ర నేతల మధ్య ఐక్యత అన్నది కనిపించడంలేదు. నిత్య విరోధులుగా కనిపించే కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేసి అధికారం సాధించారు. బీజేపీలో మాత్రం నేతలు కలిసిపోయే పరిస్థితులు దరిదాపుల్లో కూడా కనిపించడం లేదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి దాటి బయటకు వెళ్లరనే టాక్ ఉంది. అసంతృప్తితో రగిలిపోతున్న నేతలను పిలిచి మాట్లాడే నాయకత్వమే కరువైందని చాలా మంది నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత, ఉత్తర్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన డాక్టర్ లక్ష్మణ్.. కేవలం ప్రెస్మీట్ల వరకే పరిమితమవుతున్నారనే విమర్శలున్నాయి. పార్టీ సమావేశాల్లో ఒకే వేదికపై కనిపించే నేతలు.. అంతర్గతంగా మళ్లీ చర్చించుకున్న దాఖలాలే లేవు. రాష్ట్ర నేతలందరూ కలిసికట్టుగా ఒక్కోసారి ఒక్కోనేత ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ మీట్, లంచ్ మీట్, డిన్నర్ మీట్ ఏర్పాటు చేసుకోవాలని అమిత్ షా చాలా సందర్భాల్లో సూచించినా తెలంగాణ కమలం నేతలు ఏనాడు అమలు చేయలేదు. సమన్వయలేమి సమస్యకు చాలా సందర్భాల్లో పార్టీ హైకమాండ్ పరిష్కార మార్గాలు చూపినా రాష్ట్ర నేతలు మాత్రం లైట్ తీసుకున్నారు. ఆదిలాబాద్ ఎంపీ సోయం బావురావు ఏనాడు పార్టీ వ్యవహారాల్లో ఇన్వాల్వ్ కాలేదు.

# రహదారులకు మహర్దశ

● అంచనా వ్యయం 100 కోట్లు ● పరిపాలన అనుమతులు ఇస్తూ జీవో జారీ ● మంత్రి రాకతో మారిన సీన్
● తొలి హామీని నిలబెట్టుకున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
● సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృతజ్ఞతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత నల్గొండ జిల్లా రోడ్లకు మహర్దశ పడుతున్నది. రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖలో తొలి మంజూరీ నల్గొండ జిల్లాకే దక్కింది. దీంతో జిల్లాలోని రోడ్ల రూపురేఖలు మారిపోనున్నాయి. మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం చేసిన 100 కోట్ల విలువైన ఈ నాలుగు రహదారుల విస్తరణ ప్రతిపాదనలకు బుధవారం ప్రభుత్వం పరిపాలన అనుమతులిస్తూ జీ.ఓ.ఆర్టీ నెం-22 ను విడుదల చేసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వయంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో సంప్రదింపులు జరిపి ఈ పనులను వేగంగా మంజూరీ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగు ప్రతిపాదిత రహదారులపై నల్గొండ జిల్లా ప్రజలు నిత్యం నరకం చూసినప్పటికి గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించకోలేదన్నారు.

జిల్లా ప్రజలు, పత్రికలు, టీవీ ఛానెళ్లు ఈ రోడ్ల దుస్థితి గురించి కొన్ని వందలసార్లు తెలియజేసే ప్రయత్నం చేసినా కనీస స్పందన కరువయ్యింది. ఎందరో యువకులు ఈ రహదారులపై ప్రమాదాల్లో చనిపోతుంటే నా మనసు చలించిపోయిందని ఇదే విషయం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కి వివరించి కాంగ్రెస్ పార్టీని ఆదరించిన నల్గొండ జిల్లా ప్రజల రుణం తీర్చుకుందామనే సదుద్దేశంతో ఈ నాలుగు రోడ్లను నెల రోజుల్లో మంజూరీ చేయించినాను అని తెలిపారు. ఈ రోడ్లను పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించి.. వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేసి జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటానని.. తానే స్వయంగా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తానని ఆయన తెలిపారు. అంతేకాదు.. రాబోయే రోజుల్లో తెలంగాణలోని ప్రతీ రోడ్డును అభివృద్ధి చేసి ప్రమాదరహిత తెలంగాణ నిర్మిస్తామని ఆయన తెలిపారు.

# సీఎంతో మైక్రాన్ కంపెనీ సీఈవో భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రపంచంలోనే అతి పెద్ద మెమరీ చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీ ప్రెసిడెంట్, సీఈవో సంజయ్ మెహ్రోత్రా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్రెడ్డితో భేటీ అయ్యారు. అమెరికా నుంచి ప్రత్యేకంగా సీఎంను కలిసేందుకు వచ్చిన సంజయ్ మెహ్రోత్రా గురువారం సాయంత్రం సీఎం నివాసంలో ఆయనను కలుసుకున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు, పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మైక్రాన్ కంపెనీ ఆసక్తి చూపితే రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలను అందిస్తుందని ముఖ్యమంత్రికి భరోసా ఇచ్చారు. పరిశ్రమల స్థాపన, నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన ఈ సంస్థ సెమీ కండక్టర్ల తయారీలో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద కంపెనీ. మెమరీ చిప్ తయారు చేసే అతి పెద్ద సంస్థల్లో ఒకటి.

# సంపాదకీయం

editpage@suryaa.com

భరత దేశంలో స్థానిక సంస్థలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది, దేశానికి వెన్నుముక గ్రామాలు అని మనకీ తెలుసు, మరీ అలాంటి గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు పోతుంది అనీ చెప్పవచ్చు, సరిగ్గా కనీస సరైన సౌకర్యాలు లేని గ్రామాలు, అభివృద్ధి కి అమడా దూరంలో ఎన్నో ఉన్నాయి, మరీ అలాంటి వాటి కోసం మన ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి. భారత రాజ్యాంగంలో స్థానిక సంస్థలను గురించి అధికరణ 73, 74 లు వివరిస్తాయి, స్థానిక సంస్థలను పాలన ఒక ప్రత్యేక కోణంలో ఉంటాయి.

అర్హతలు జోడించాలి: స్థానిక సంస్థల లో సర్పంచ్ దగ్గర నుండి జిల్లా స్థాయి వరకు పోటీ చేసే ప్రతి ఒక్కరికీ కనీస అర్హత ఉండే విధంగా చూడాలి, ఎందుకంటే స్థానిక సంస్థల లలో కనీసం ఒక్కే స్థాయిలో ఒక విధంగా ఉండాలి, సర్పంచ్ కి కనీసం పది చదువుకునే విధంగా, ఆ పై ఉన్న స్థాయిలకు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థాయి కి కనీసం డిగ్రీ పెడితే బాగుంటది అని భావించవచ్చు, ప్రస్తుతము ఉన్న సమాజం లో రాజకీయ

## స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి

నాయకులకు ఒక అర్హత అంటూ లేదు, కనీసం ఏదైనా ఒక ఆఫీస్ లో గుమస్తా పని చేయాలన్నా పది చదువుకుని ఉండాలి అని తెలుసు, మరి రాజకీయ నాయకులకు ఎందుకు ఉండొద్దు అని అలోచన చేయరు ? ఇప్పుడు పెరుగుతున్న అక్షరాస్యత దృష్ట్యా కనీసం అర్హతలు పెట్టొచ్చు అని అందరికీ తెలిసిన విషయమే, మరీ అదే చట్టాలు చేసే రాజకీయ నాయకులకి ఎందుకు అర్హత ఉండొద్దు మరీ, నేడు పార్లమెంట్ లో ఉన్న నాయకులు పెద్ద ఒక నలభై శాతం క్రిమినల్ బ్యాక్ రౌండ్ ఉన్నది గతం లో మనం విన్నం, కాబట్టి మారుతున్న సమాజానికి అనుగుణంగా, అర్హతలు పెట్టొచ్చు అని చెప్పవచ్చు.

: దేశంలో ఇప్పటికీ చాలా గ్రామీణ ప్రాంతాల లలో వైద్యం సరిగ్గా అందక చాలా మంది చనిపోతున్నారు, గత మూడేళ్ల క్రితం కోవిడ్ కారణంగా దేశంలో సరిగ్గా ఆక్సిజన్ లేక ఎంతో మంది ప్రజలు చనిపోయిన విషయం మనకీ తెలిసింది, గ్రామీణ ప్రాంతాల విషయం దృష్ట్యా కనీసం ఒక ప్రభుత్వం రెండు లేదా మూడు గ్రామాలను కలిపి ఒక ప్రైమరీ హెల్త్ న్యూట్రిషన్ సెంటరు లు ఏర్పాటు చేసే విధంగా చేయాలి, రోజు రోజు కీ పెరుగుతున్న కార్పొరేట్ వైద్యం వల్ల పేదలు పెద్ద హస్పిటల్ కి వెళ్ళలేని పరిస్థితి మనకీ తెలిసింది, అలాంటప్పుడు ప్రభుత్వము చొరవ తీసుకుని, ఎప్పుడు గ్రామం లో ఒక ఎంబిబిఎస్ లెవెల్ డాక్టర్ నీ ఏర్పాటు చేసే విధంగా చూడాలి, నిత్యం మందులు, అందుబాటు లో ఉండే విధంగా కనీసం స్థాయి వరకూ అయిన ఏర్పాటు చేస్తే స్థానిక సంస్థల విషయం లో చాలా బాగుంటుంది అని చెప్పవచ్చు.

దేశంలో పిల్లల్లో ఇప్పటికీ కనీసం విద్య ఉపాధి లేక చాలా ప్రజలు ఉన్నారు, అందుకోసం, గతంలో ప్రభుత్వాలు వాయోజనులకు విద్య అక్షరాస్యతా పెంచే విధంగా సాక్షర భారత్ లు, రాత్రి బదులు, పెట్టీ కొంత మేర చేసిన ఉపయోగం ఉండే, నేడు అవి కూడా పని చేయటం లేదు, పల్లెలలో నేడు ఇంటర్నెట్ స్థాయి లెవెల్ పెరిగింది, కాబట్టి మోడర్న్ గ్రంథాలయాలు నెలకొల్పి ఎంతో మంది యువకులకు ఉపాధి సొంతంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు చేయాలని కోరుకుందాం, అలాగే గతంలో ఉన్న కాంగ్రెస్ హయాంలో తీసుకువచ్చిన బృాహత్తర కార్యక్రమం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వల్ల, పల్లెలలో ఎంతో మందికి ఉపాధి లభించిన విషయం మనకీ తెలుసు, ఇప్పుడు ఉన్న బీజేపీ దానిని నిర్వీర్యం చేయాలనే యోచనలో ఉంది అని చెప్పాలి, కాబట్టి ఉన్న ప్రభుత్వాలు పల్లెలలో విద్య ఉపాధి అవకాశాలు ఎక్కువగా తీసుకురావాలి అని కోరుకుందాం. ఏ పార్టీ ప్రభుత్వం అయిన స్థానిక సంస్థల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకునీ స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి అని ఒక పౌరునిగా కోరుకుంటున్నాను... జై హింద్

# తప్పు సరిదిద్దిన సుప్రీం

గుజరాత్ అల్లర్ల లో నిండు గర్భిణి బిల్కిస్ బానో ని అత్యాచారం చేసి,వారి బంధువుల్ని హత్య చేసిన కేసులో యావజ్జీవ శిక్ష పడిన 11 మంది నేరస్తులను జైలు నుండి ముందే విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం నిర్ణయాన్ని కొట్టివేస్తూ వారిని మళ్ళీ జైలు కి పంపమని సుప్రీం తీర్పు నివ్వడం మంచి పరిణామం.న్యాయ స్థానం పట్ల,చట్టం పట్ల, బాధితురాలిలోనే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపే మంచి తీర్పు. ప్రస్తుత నిబంధనల మేరకు అత్యాచారం,హత్య కేసుల్లో యావజ్జీవ శిక్ష పడే ఖైదీలకు ఇలా క్షమాభిక్ష,శిక్ష తగ్గింపు కోసం అడిగే అవకాశం లేదు.అందుకనే వారు 1992 నుండి 2014 వరకు అమలౌతున్న నిబంధనల మేరకు శిక్ష తగ్గించమని కోరడం,వెంటనే గంపగుత్తగా గుజరాత్ రాష్ట్ర పభుత్వం సరేననడం,కేంద్రం కూడా ఆమోదం తెలపడం జరిగి పోయింది.ఇలాంటి హీన నేరం లో ముందే విడుదలయిన 11 మందికీ వారి ప్రాంతంలో కూడా ఘనమైన స్వాగతం దొరికింది.2022 లో ఈ ఉదంతం బాధితురాలికే కాకుండా చూసే వాళ్లకు కూడా తీవ్ర అన్యాయం అనిపించింది.ఇప్పుడా నిర్ణయాన్ని సుప్రీం కొట్టివేయడం జరిగిన తప్పు ను సరిదిద్దే చర్య.ఆరోజు ఖైదీల్లో ఒకరి వాదన ఏమిటంటే నేరం జరిగింది 2002 లో,శిక్ష పడింది 2014 కన్నా ముందు కాబట్టి అప్పటికి అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం శిక్ష తగ్గింపు కోసం అర్హులమే అని.ఆ మాట తోనే నాడు సుప్రీం సరే పరిశీలించ మని గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది.ఇప్పుడు తేల్చింది ఏమిటంటే అప్పటి విన్నపం లో పూర్తి వివరాలు తెలపక పోవడం ద్వారా ఆ ఖైదీ తమని మోసపూరితంగా తప్పు దోవ పట్టించాడని.అప్పటి ఆదేశాలతో గుజరాత్ రాష్ట్ర పభుత్వం తనకు లేని అధికారాన్ని చూపించి తనతో బాటు,మరో పదిమందిని విడుదల చెయ్యడం ద్వారా అధికార దుర్వినియోగం చేసిందని.ఎందుకంటే ఈ నేరాన్ని విచారణ చేసి,తీర్పు వెలువరించింది మహారాష్ట్ర లోని న్యాయస్థానం. కాబట్టి శిక్ష తగ్గింపు పై నిర్ణయాధికారం ఆ ప్రభుత్వానికి తప్పించి వేరే ఎవరికీ ఉండదు.పైగా ప్రభుత్వాలకు శిక్ష తగ్గింపు అధికారాన్ని ఇచ్చింది కొన్ని అరుదైన,సమాజానికి హాని కలిగించని వ్యక్తిగత కేసుల్లో తప్ప అన్నింట్లో కాదు.ఆ విచక్షణ పాటించకపోతే చట్టం స్ఫూర్తి గానీ,న్యాయం భావన గానీ కొరగాకుండా పోతాయి. సుప్రీం తీర్పు సమాజంలో,అధికార కేంద్రాల్లో బాధ్యత నింపాలి.బాధితుల పట్ల న్యాయంగా వ్యవహరించే విజ్ఞత కలిగించాలి.

**–డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ,**
**విజయనగరం. 9440836931**

# జమిలీ ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి




**● ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు సాధ్యమేనా? ● సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి కేంద్ర సర్కారు ఏర్పాటు ● హంగ్ హౌస్, అవిశ్వాస తీర్మానం, ఫిరాయింపుల సంగతేంటి? ● ఇంకా లోతైన అధ్యయనం చేయాల్సి ఉందన్న లా కమిషన్ ● ఇప్పటికే మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటి జనవరి 15 ఆఖరు తేదీ కావడంతో ప్రజల నుంచి విశేష స్పందన**

**బి.వి.రమణ**
**9440740015**

గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలే కాకుండా మున్సిపాలిటీలు, పంచాయతీలకు కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు సా'ద్యాసా'ద్యాలను కమిటీ పరిశీలిస్తుంది. హంగ్ హౌస్, అవిశ్వాస తీర్మానం, ఫిరాయింపులు లేదా అలాంటి మరేదైనా సంఘటన ఉంటే ఏకకాల ఎన్నికలకు అనుసం'దానించబడిన సా'ద్యమైన పరిష్కారాలను కమిటీ విశ్లేషించి, సిఫార్సు చేస్తుంది. జాతీయ, రాష్ట్ర, పౌర సంస్థలు మరియు పంచాయతీ ఎన్నికలకు చెల్లుబాటు అయ్యే ఓటర్ల కోసం ఒకే ఎలక్టోరల్ రోల్ మరియు గుర్తింపు కార్డు అన్వేషించబడుతుందని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో తెలిపింది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సా'ద్యాసా'ద్యాలపై అ'ద్యయనానికి కేంద్ర సర్కారు ఏర్పాటుచేసిన వన్ నేషన్ వన్ ఎల'న్ కమిటీకి ప్రజల నుంచి ఇప్పటివరకు 5వేలకుపైగా సలహాలు, సూచనలు వచ్చాయి. లాస్ట్ డేట్ జనవరి 15 కావడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. ఇప్పటివరకు వచ్చిన 5వేలకుపైగా సూచనలన్నీ ఈ-మెయిళ్ల ద్వారా అందాయని అ'దికార వర్గాలు తెలిపాయి. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం ప్రస్తుతమున్న చట్టపరమైన అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో ఏవి'దమైన మార్పులు చేర్పులు చేస్తే ాగుంటుందనే దానిపై సూచనలు చేయాలని మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ సారథ్యంలోని వన్ నేషన్ వన్ ఎల'న్ కమిటీ ఇటీవల కోరింది. జనవరి 15లోగా ప్రజలు తమ సలహాలు, సూచనలను పంపొచ్చని వెల్లడించింది. కమిటీ వెబ్‌సైట్ .. లో సూచనలను పోస్ట్ చేయాలని లేదంటే -. ఐడీకి కూడా ఈ-మెయిల్ చేయొచ్చని కోరింది. జమిలి ఎన్నికలపై స్టడీ చేసేందుకు ఈ కమిటీ గతేడాది సెప్టెంబరులో ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండుసార్లు సమావేశాలను నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ పార్టీలు, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలను కూడా సేకరించింది. దీనిపై న్యాయ కమిషన్ సలహాలను సైతం స్వీకరించింది. ఈ అంశాలన్నీ కలిపి ఒక సమగ్ర తుది నివేదికను కమిటీ రూపొందించనుంది. ఈ నివేదిక ఆ'దారంగా కేంద్ర సర్కారు తదుపరి నిర్ణయాలను తీసుకుంటుంది.

గతేడాది సెప్టెంబర్‌లో ఏర్పాటైన కోవింద్ కమిటీ ఇప్పటివరకు రెండు సార్లు సమావేశమైంది. దేశంలోని 6 జాతీయ, 33 రాష్ట్ర పార్టీలతోపాటు 7 గుర్తింపు పొందని పార్టీల నుంచి ఇప్పటికే జమిలీ ఎన్నికలపై అభిప్రాయాలు కోరింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనపై ఒకరోజు పరస్పర చర్చను కోరుతూ ఇటీవల రాజకీయ పార్టీలకు లేఖ కూడా రాసింది. జమిలీ ఎన్నికలపై లా కమిషన్ అభిప్రాయాలను కూడా కమిటీ ఇప్పటికే తీసుకుంది. భారత రాజ్యాంగం ఇతర చట్టబద్ధమైన నిబం'దనల ప్రకారం ప్రస్తుతం ఉన్న ఫ్రేమ్‌వర్క్‌ను కోవింద్ కమిటీ దవష్టిలో పెట్టుకోనుంది. లోక్‌సభ రాష్ట్ర శాసనసభలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకాకాలంలో ఎన్నికలు నిర్వహించడం కోసం సిఫార్సులు చేయడానికి కోవింద్ కమిటీ ఏర్పాటైంది.

**కమిటీలో ఎవరెవరు ఉన్నారు ?**

జమిలీ ఎన్నికల సా'ద్యాసా'ద్యాలను పరిశీలించే కమిటీలో అ'దికార, ప్రతిప' నేతలతో పాటు శాసన, న్యాయ, ఆర్థిక నిపుణులకు కేంద్ర సర్కారు చోటు కల్పించింది. కమిటీలో రామ్నాథ్ కోవింద్తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ ఎంపీ అ'దీర్ రంజన్ చౌదరి, రాజ్యసభ మాజీ ప్రతిప' నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే, లోక్సభ మాజీ సెక్రటరీ జనరల్ డాక్టర్ సుభాశ్ సీ కశ్యప్, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి ఉన్నారు.

వన్ నేషన్ వన్ ఎల'న్ పై కీలక విషయం బయటికి వచ్చింది. 2024లో జమిలి ఎన్నికలు లేనట్టే అని సంకేతాలు వెలువడ్డాయి. వచ్చే ఏడాది జమిలి ఎన్నికల నిర్వహణ అసా'ద్యమని, 2029 నాటికి ఆ దిశగా ఏర్పాట్లు చేసుకోవచ్చని కేంద్ర సర్కారుకు లా కమిషన్ సిఫార్సు చేసిందంటూ జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. దీంతో వచ్చే సంవత్సరంలో దేశంలో గ్రామ పంచాయతీ నుంచి లోక్ సభ దాకా జమిలి ఎన్నికలు జరగ'వని తేలిపోయింది. రెండు రోజుల క్రితమే ఢిల్లీలో భేటీ అయిన లా కమిషన్.. వన్ నేషన్ వన్ ఎల'న్ పై ఈ మేరకు అభిప్రాయానికి వచ్చిందని సమాచారం. ఇదే విషయాన్ని కేంద్ర న్యాయశాఖకు తెలియజేసిందని సంబం'దిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ అంశంపై లా కమిషన్ రిపోర్టు తయారీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని, మరింత స్టడీ చేసిన తర్వాతే రిపోర్టు రూపకల్పన ఒక కొలిక్కి వస్తుందని తెలిపాయి.

**లాకమిషన్ ఛైర్మన్ ఏమన్నారంటే..**

ఒకే దేశం, ఒకే ఎన్నిక అంశంపై ఇంకా లోతైన అ'ద్యయనం చేయాల్సి ఉంది. దీనిపై ఇంకా చర్చలు జరుగుతున్నాయి. అందుకే నివేదికను ఫైనలైజ్ చేయలేదు. దీంతో పాటు పోక్సో యాక్ట్, ఆన్‌లైన్ లకు సంబం'దించిన రిపోర్టులు కూడా ఫైనలైజ్ కావాల్సి ఉంది అని లాకమిషన్ ఛైర్మన్ జస్టిస్ రీతూరాజ్ ఆవస్తి పేర్కొనడం గమనార్హం.

**జమిలి ఎన్నికల ప్రయోజనాలు**

వన్ నేషన్ వన్ ఎల'న్ వల్ల ని'దులతో పాటు సమయం ఆదా చేయవచ్చు.
పాలనాపరమైన పనులపై ఎన్నికల ప్రభావం తగ్గుతుంది.
అభివఎద్ధి పనులకు ఎక్కువ సమయం దొరుకుతుంది.
ఎన్నికల నియమావళి దేశం మొత్తం ఒకేసారి అమల్లో ఉంటుంది.
పాలనాపరమైన పనులకు ఆటంకాలు తగ్గుతాయి.
రాజకీయ నాయకులు పాలసీల రూపకల్పనపై దవష్టి పెట్టడానికి అ'దిక సమయం దొరుకుతుంది.

**జమిలి ఎన్నికల సవాళ్లు**

దేశంలోని ఓటర్లకు, అ'దికారులకు, ఎన్నికల నిర్వహణకు తగ్గ లాజిస్టిక్స్ అవసరం.
భద్రతా పరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.
ఎన్నికల వేళ ప్రజలకు, పోలింగ్ సిబ్బందికి తగినంత భద్రత కల్పించడంలో సవాళ్లు ఎదురుకావచ్చు.
జాతీయ, ప్రాంతీయ సమస్యలు ఒకేసారి తెరపైకి వచ్చి గందరగోళం నెలకొనవచ్చు.
రాజ్యాంగబద్ధ సవరణ చేయడం కూడా పెద్ద సవాళుతో కూడుకున్న విషయమే.
ఓటర్లు లోక్‌సభ, అసెంబ్లీలో ఒకే పార్టీకి ఓటు వేసే అవకాశం ఉండొచ్చు.

# పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు

**● మంత్రులను జిల్లాలకు నియమించిన కాంగ్రెస్ పార్టీ ● కనీసం 12 సీట్లు గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి కేడర్ కు దిశా నిర్దేశం ● కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై బిజెపి ప్రచారం ● పలు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్చార్జ్ లను నియమించిన బిజెపి ● పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని టిఆర్ఎస్ నేతలకు దిశా నిర్దేశం ● పార్లమెంట్ నియోజకవర్గ సమావేశాలకు ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత హాజరు ● మూడు ప్రధాన పార్టీలు పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్న వైనం ● తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరిగే అవకాశం**



**విద్య తెలంగాణ బ్యూరో**
**9391618181**

ప్రధాన రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాయి. పార్లమెంటు స్థానాలను అధికంగా తెలుసుకోవాలన్న సదుద్దేశంతో తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీ ముందస్తుగానే వ్యూహరచన చేయడంతో రాబోయే ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రత్యక్ష పార్టీలైన భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ తో పాటు కాంగ్రెస్ సైతం పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా పలు పార్లమెంటు సెగ్మెంట్లకు సంబంధించిన నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్తు ఛైర్మన్లు లతోపాటు పార్టీ కేడర్ ను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ ఆవిర్భావం రోజునే సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా లోక్సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ బలోపేతానికి 'డొనేట్ ఫర్ దేశ్' పేరుతో దేశవ్యాప్తంగా విరాళాలు సేకరించనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. డిసెంబరు 18న తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిల్లీలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, అజయ్ మాకెన్లు వెల్లడించారు. అదే రోజు విరాళాల కోసం ఆన్లైన్ లింక్ను కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు.

18 ఏళ్లు దాటిన భారతీయులెవరైనా 138 రూపాయల నుంచి 1,380, 13,800 రూపాయలను విరాళంగా ఇవ్వచ్చని మాకెన్ చెప్పారు. ఇది 138 ఏళ్ల కాంగ్రెస్ ప్రస్థానాన్ని గుర్తుచేస్తుందన్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ రోజైన డిసెంబరు 28 వరకు ప్రధానంగా ఆన్లైన్ వేదికగా, తర్వాత క్షేత్రస్థాయిలో విరాళాల సేకరణ చేపడతామని స్పష్టం చేశారు. దాదావు వందేళ్ల క్రితం మహాత్మాగాంధీ ప్రారంభించిన చారిత్రక తిలక్ స్వరాజ్ ఫండ్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు. డిసెంబరు 28న 10 లక్షల మందితో నాగ్పూర్లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఇదిలా ఉండగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్(ఏడీఆర్) సంస్థ ఇటీవలి గణాంకాల ప్రకారం కాంగ్రెస్ నిధుల విలువ రూ.805 కోట్లుగా ఉంది. మరోపక్క బీజేపీ నిధుల విలువ భారీ స్థాయిలో రూ.6,046 కోట్లుగా ఉంది. కాంగ్రెస్ పార్టీకి అందుతున్న విరాళాలు గత ఏడేళ్లలో తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో బీజేపీకి ప్రకటించిన కార్పొరేట్ విరాళాల మొత్తం అన్ని జాతీయ పార్టీలకు అందిన విరాళాల కంటే మూడు రెట్లు ఎక్కువ. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 18 రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే ఎన్నికల వేళ నిధుల కొరతను అధిగమించేందుకు కాంగ్రెస్ 'క్రౌడ్ ఫండింగ్'కు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు కూడా హస్తం పార్టీ ఇదే దారిని అనుసరించింది. మరోవైవు ముందస్తుగానే పలు జిల్లాలకు మంత్రులను ఇన్చార్జులుగా నియమించింది. అదేవిధంగా పార్లమెంట్ సెగ్మెంట్ లకు సైతం పరిశీలకులు నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పాటు కేంద్రం ద్వారా ఇప్పించిన నిధులకు సంబంధించిన వివరాలను కూడా పార్టీ శ్రేణులకు ఇచ్చి తాము చేసిన అభివృా ఎద్ధి గురించి ముందస్తుగానే వివరించాలని సంజయ్ సూచించారు. గ్రామ గ్రామాన కూడా అభివృాఎద్ధి పనులకు సంబంధించిన చర్చ జరిగే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని బండి సంజయ్ భావిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల చివరి వారంలో 20 వేల మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహించడానికి ప్లాన్ చేస్తున్నారు. బండి సంజయ్ పలు అంశాలను వారికి వివరించారు. జాతీయ భావమే కాదు కేంద్రం ద్వారా నిధులు ఇప్పించడంలోనూ ముందు వరసలో నిలిచిన విషయాన్ని ప్రజలకు చేరవేసినట్టయితే సునాయసమైన విజయాన్ని మరో సారి అందుకోవచ్చని బండి సంజయ్ అంచనా వేస్తున్నారు. ఇందులో భాగంగానే బండి సంజయ్ ముందస్తుగా పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. సిట్టింగ్ ఎంపీగా ప్రజల్లోకి ముందుగానే చొచ్చుకుని వెళ్తే.. ప్రత్యర్థి పార్టీలు వెనకపబడిపోతాయమని ఎన్నికల నాటికి తనకు లాభిస్తుందని భావించిన సంజయ్ ఇప్పుడే కార్యరంగంలోకి దూకారని తెలుస్తోంది.

గతంలో ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టిన ప్రాంతాల్లోని ప్రజలతో మమేకం అయ్యేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నెలఖారున లోకసభ పరిధిలోని పార్టీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏడు సెగ్మెంట్ల పరిధిలోని పార్టీ క్యాడర్ను ముందుగానే సమాయత్తం చేసి సానుకూల ఫలితాలు రాబట్టేందుకు కదనరంగంలోకి దూకారు. ఇక ఈసారి అధిక మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు బీజేపీ నేతలు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తామని అంటున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎంపీ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే పనిలో పడ్డారు. లోకసభ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో పార్టీ శ్రేణులు కార్యక్షేత్రంలోకి దిగాలని పిలువునిచ్చారు. ప్రత్యర్థి పార్టీల కంటే ముందే ఎన్నికల రణరంగంలోకి దూకిన సంజయ్ బూత్ లెవల్లో పార్టీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది. రానున్న లోక్ సభ ఎన్నికల నాటికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విస్తృాఎతంగా ప్రచారం జరగాలని సంకల్పించిన ఆయన ఆ దిశగా క్యాడర్ను పురమాయిస్తున్నారు. గత ఎన్నికల కంటే అధిక మెజారిటీ కోసం ప్లాన్ చేస్తున్నారు. కరీంనగర్లో ఇప్పుడే రాజకీయం వేడెక్కింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏడు సెగ్మెంట్లలోని పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తీసుకవచ్చే వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. ఎంపీ ఎన్నికల నాటికి గ్రౌండ్ లెవల్లో పటిష్ట పర్చుకోవాలన్న లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలు వేస్తున్నారు. లోకసభ పరిధిలో కేంద్రం నుంచి మంజూరు చేయించిన నిధుల వివరాలను కూడా ప్రజలకు చేరవేయాలని భావిస్తున్నారు. తాజాగా ఏడు సెగ్మెంట్లలోని పార్టీ శ్రేణులతో కీలక సమావేశం కూడా ఏర్పాటు చేసి క్యాడర్కు దిశానిర్దేశం చేశారు. రెండుసార్లు అధికారాన్ని అనుభవించిన భారత రాష్ట్ర సమితి ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోవడంతో పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో గల ప్రజాప్రతినిధులను సమావేశపరిచి సమీక్షిస్తున్నారు. ఇందులో భాగంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్యే టి. హరీష్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లు పార్లమెంట్ సెగ్మెంట్ల సమావేశాల్లో హాజరై శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. పలు ప్రధాన రాజకీయ పార్టీలు ముందస్తుగానే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావడంతో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికల వేడి మొదలైంది అన్న విధంగా తయారైంది. ప్రధాన రాజకీయ పార్టీలు తీవ్రంగా పోటీ పడుతున్న నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీ అత్యధిక పార్లమెంట్ సెగ్మెంట్ కైవసం చేసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# భారతీయ ఆత్మను విశ్వవ్యాప్తం చేసిన వివేకానందుడు

భారతీయ హిందూ ఆధ్యాత్మిక యోగి, మహర్షి, హిందూ సన్యాసి, ప్రముఖ తత్వవేత్త స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా ప్రతి ఏట జనవరి 12న జాతీయ యువ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నాం. దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలు, యువశక్తిని దేశాభివృాఎద్ధికి వినియోగించుకోవడం, ఆధునిక నైపుణ్యాలను అందించడం లాంటి పలు అంశాలను చర్చించే వేదికలుగా జాతీయ యువ దినోత్సవాలు వినియోగప డుతాయి.

భారత ప్రభుత్వం 1984లో తీసుకున్న తీర్మానం ప్రకారం 12 జనవరి 1985 నుంచి ప్రతి ఏట స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జాతీయ యువ దినం (నేషనల్ యూత్ డే) నిర్వహించుకోవడం ఆనవాయితీ గా మారింది

వివేకానందుడి జీవితం లోంచి స్ఫూర్తిని నింపాలనే సదుద్దేశంతో దేశ నలుమూలల విస్తరించి ఉన్న విద్యాసంస్థలు, విశ్వవిద్యా లయాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, పౌర సమాజంలో యువతకు సంబంధించిన వ్యాసరచన/వక్తృత్వ పోటీలు, సెమినార్లు, యోగాసనాలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, అవయవదాన ప్రతిజ్ఞలు, ప్రదర్శనలు, సంగీత వేదికలు, ధ్యానాలు, ప్రాణాయామాలు, క్రీడలు, సాంస్కృాఎతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, చర్చాగోష్టులు, యువజనోత్సవాలు, రేడియో ఉపన్యాసాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు.

**భారతీయ ఆత్మ వివేకానందుడు:**

నరేంద్రనాథ్ దత్త లేదా స్వామి వివేకానందుడు 12 జనవరి 1863న బెంగాలీ కుటుంబంలో భువనేశ్వరి దేవి-విశ్వనాథ దత్త దంపతులకు కలకత్తాలో జన్మించారు. రామకృాఎష్ణ పరమహంస శిష్యరికంలో భారతీయ ఆత్మను, హిందూమత సారాన్ని, వసుదైక కుటుంబ భావనలను విశ్వ వ్యాప్తం చేసి ప్రపంచ మానవాళిన ఏకం చేసే ప్రయత్నాలు కొనసాగించారు. 1893లో పాశ్చాత్య దేశాలు పయనించి చికాగోలో ప్రపంచ మత పెద్దల సదస్సులో భారతీయ హిందుత్వ ఆత్మను ఆవిష్కరించారు. నిస్వార్థ యువశక్తి వినియోగంతోనే దేశ భవిత సుసాధ్యమని గట్టిగా నమ్మి దేశ యువతను జాగృాఎత పరిచారు.



**(12 జనవరి జాతీయ యువ దినోత్సవం సందర్భంగా)**

తన 39వ ఏట 04 జూలై 1902న మహాసమాధి అయిన వివేకానందుడు భారత జాతిని నిరంతరం జాగృాఎత పరుస్తూనే ఉంటారు. సామాజిక పునరుజ్జీవనం, ఆధునిక భావనలను ప్రచారం చేయడంలో సఫలీకృాఎతమైన వివేకానందుడి బోధనలు విశ్వజనీనాలు, నిత్య ప్రేరణలుగా నిలుస్తున్నాయి.

**ప్రపంచాన్ని యువ భారతం శాసించగలదా..!**

దేశ జనాభాలో యువత మాత్రమే దేశ సమగ్రాభివృాఎద్ధిని, రేపటి బంగారు భవితను నిర్ణయిస్తారు. భారత దేశానికి మాత్రమే అందుబాటులో ఉన్న అపూర్వ వరం అత్యధిక యువశక్తి అని మనకు తెలుసు. విద్య, నైపుణ్యం, శక్తియుక్తులు కలిగిన భారత దేశం రాబోయే రోజుల్లో ప్రపంచానికే దీపస్తంభం కానుందని నమ్మాలి. దేశ జనాభా(దాదావు 140 కోట్లు)లో 15-59 ఏండ్ల ఉత్పత్తి సామర్థ్య జనాభా దాదావు 62 శాతం ఉండడం, 25 ఏండ్ల లోవు జనాభా 54 శాతం ఉండడంతో మన దేశానికి యువ భారతం అని పేరుంది.

భారతీయుల సగటు వయస్సు 29 ఏండ్లు ఉండగా, అమెరికన్లకు 40 ఏండ్లు, యూరోపియన్లకు 46 ఏండ్లు, జపనీయుల సగటు వయస్సు 47 ఏండ్లు ఉండడం గమనించాలి. యువ శక్తి అధికంగా ఉన్నప్పటికీ 73-ఏండ్ల స్వతంత్ర భారతాన్ని పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, లింగ అసమానతలు, మతవిద్వేషాలు, అనారోగ్యాలు, అత్యాచార హత్యలు/హింసలు, పోషకాహారలోపం, అవినీతి, ఆర్థిక-సామాజిక-రాజకీయ అసమానతలు లాంటి పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్లో 130వ ర్యాంకు, హ్యూమన్ కాపిటల్ ఇండెక్స్లో 115వ ర్యాంకు, గ్లోబల్ హంగర్ ఇండెక్స్లో 100వ ర్యాంకు, వరల్డ్ హాపినెస్ ఇండెక్స్లో 122వ ర్యాంకు, ఇన్క్లూజివ్ డెవలప్మెంట్ ఇండెక్స్లో 62వ ర్యాంకు, జెండర్ డెవలప్మెంట్ ఇండెక్స్లో 141వ ర్యాంకు, గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజెస్లో 145వ ర్యాంకులో ఉండడం అత్యంత విచారకరం. దేశం ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నింటికీ యువశక్తే సరైన సమాధానాన్ని వెదకాలి. యువత నాయకత్వం వహించి స్వర్ణ భారతిని నిర్మించాలి. యువశక్తి సదిశలో శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను ప్రోది చేసుకుంటూ, వివేకానందుడి దివ్య వారసులుగా భవ్యంగా వెలగాలి. భరతమాత ముద్దు బిడ్డలుగా ఆనంద, ఐశ్వర్య, ఆరోగ్య, మానవీయ విలువల భారతాన్ని సుసాధ్యం చేయాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**- 9949700037**

# బిజినెస్

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

● సెన్సెక్స్ 63.47 పాయింట్లు లాభం..
● నిఫ్టీ 28.50 మేర లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల అంశాలతో ఇవాళ ఉదయం లాభాలతో మొదలైన సూచీలు ఆద్యంతం లాభాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 71,991.97 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 63.47 పాయింట్ల లాభంతో 71,721 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ కూడా 28.50 పాయింట్లు లాభపడి 21,647.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.03గా ఉంది. హీరోమోటో కార్ప్, బజాజ్ ఆటో, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, భారత్ పెట్రోలియం షేర్లు లాభపడగా.. పాలీక్యాబ్ ఇండియా, ఆస్ట్రాజెనికా ఫార్మా, ఫోయెనిక్స్ మిల్స్, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాలబాటపట్టాయి. మరోవైపు ఇవాళ మధ్యాహ్నం ప్రారంభమైన ఐరోపా మార్కెట్లలో... డీఎఎక్స్, సీఏసీ సహా ప్రధాన సూచీలన్నీ లాభాల్లోనే కొనసాగుతున్నాయి. బిట్‌కాయిన్ ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్‌ల)కు అమెరికా అనుమతిచ్చిన నేపథ్యంలో కాయిన్ విలువ 1.32 శాతం లాభపడి 46,346 డాలర్ల వద్ద కొనసాగుతోంది.





## 10 నుంచి డిస్నీ+ హాట్‌స్టార్‌లో ఎకో

డిస్నీ+ హాట్‌స్టార్ మార్వెల్ స్టూడియో సమర్పిస్తున్న, ఉత్కంఠ రేకెత్తించే ఒరిజినల్ లైవ్-యాక్షన్ సిరీస్ ఎకో వీక్షించేందుకు ఉండండి. మార్వెల్ స్టూడియో 2021 హిట్, హాక్‌ఐలో ఆమె నాటకీయ పరిచయం అనంతరం ఓక్లహోమాలోని చోక్టావ్ నేషన్‌లోని తన మూలస్థానానికి మాయా లోపెజ్ తప్పించుకున్నట్లు ఈ సిరీస్‌లో తెలుస్తుంది. ఇది ఆమె కుటుంబం, వారసత్వాన్ని కూడా అన్వేషిస్తుంది. విల్సన్ ఫిస్క్ నేర సామ్రాజ్యంలో ప్రమాదకరమైన ప్రపంచాన్ని ఎదుర్కొన్నప్పుడు ఆమె శక్తి, ప్రతీకారానికి సంబంధించిన కఠినమైన, స్వీయ-నియంత్రణ కథను సృష్టిస్తుంది. సిడ్నీ ఫ్రీలాండ్, కాట్రియోనా మెకెంజీ దర్శకత్వం వహించిన ఈ సిరిస్లో అలక్వా కాక్స్, విన్సెంట్ డిఒనోఫ్రియో వరుసగా మాయా లోపెజ్, కింగ్‌పిన్‌గా వారి పాత్రలను తిరిగి పోషిస్తున్నారు. మొట్టమొదటిసారిగా, మార్వెల్ స్టూడియోస్ ఎకో అన్ని ఎపిసోడ్‌లు జనవరి 10న హిందీ, ఇంగ్లీష్, తమిళ, తెలుగులో డిస్నీ+ హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతాయి.

### ఇండియా-జపాన్ ఫండ్

## రూ. 400 కోట్ల వరకు మదింపు

**మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్‌లో రూ. 6600 కోట్లు పెట్టుబడులు**

NATIONAL INVESIMENT & INFRASTRUCTURE FUND

mahindra Rise

ముంబై మహీంద్రా మహీంద్రా లిమిటెడ్, ఆటోమోటివ్, వ్యవసాయం, సేవల వ్యాపారాలలో అగ్రగామిగా ఉంది. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ లిమిటెడ్ ద్వారా నిర్వహించబడే ఒక ఫండ్ కోసం మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్‌లో రూ 400 కోట్లు, ఇది మహేంద్రా యొక్క చివరి-మైల్ మొబిలిటీ వ్యాపారాన్ని మూడు చక్రాల వాహనాలు (ఆల్ఫా, ట్రియో, జోర్), ఫోర్-వీలర్ ఎస్సివి (జీటో) బ్రాండ్‌లతో సహా కలిగి ఉంది. ఐజెఎఫ్ రూ. 4900 కోట్ల నిధి, జపాన్ బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్, యాంకర్ ఇన్వెస్టర్లుగా భారత ప్రభుత్వం. ఈ ఫండ్ పర్యావరణ సుస్థిరత, తక్కువ కర్బన ఉద్గార వ్యూహాలపై పెట్టుబడి పెట్టడంపై దృష్టి పెడుతుంది, అదే సమయంలో జపాన్ కంపెనీల పెట్టుబడులను భారతదేశంలోకి ప్రోత్సహిస్తుంది, ఇందులో భారతీయ, జపాన్ కంపెనీల మధ్య సహకారం కూడా ఉంది. ఐజెఎఫ్ రూ. 400 కోట్ల వరకు విలువతో రూ. 6600 కోట్లు, ఐజెఎఫ్ యాజమాన్యం మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్‌లో 6.06%, 8.25% వాటాను కలిగి ఉంది.

మహీంద్రా గ్రూప్ గ్రూప్ సీఈఓ ఎండి డాక్టర్ అనీష్ షా మాట్లాడుతూ, ఐజెఎఫ్ ద్వారా మా చివరి మైలు మొబిలిటీ ప్రయాణంలో ఎన్ఐఐఎఫ్ భాగస్వామిగా ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. మహీంద్రా గ్రూప్‌లో, రవాణా రంగం యొక్క డీకార్బనైజేషన్‌ను వేగవంతం చేయడంలో సహాయపడే స్థిరమైన చలనశీలత పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా వ్యాపార నమూనా పటిష్టత గతంలో ఐఎఫ్‌సి, ఇప్పుడు ఐజెఎఫ్ వంటి మార్క్యూ పెట్టుబడిదారులను ఆకర్షించింది. ఇది 2040 నాటికి 'ప్లానెట్ పాజిటివ్'గా ఉండాలనే మా మిషన్‌కు దగ్గరగా వెళ్లడంలో మాకు సహాయపడుతుందన్నారు.

### కడపలో బజాజ్ అలియంజ్

## జనరల్ ఇన్సూరెన్స్ కొత్త కార్యాలయం

దేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, ఆంధ్రప్రదేశ్లోని కడపలో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం మరియు మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది. భారతదేశంలో అభివృ ఎద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు సాగుతోంది, కానీ దాంతో పాటు రిస్క్, అనిశ్చిత పరిస్థితులు కూడా పెరుగుతున్నాయి. తమ నైపుణ్యంతో, బజాజ్ అలియంజ్ తమ వినూత్న ప్రోడక్టులు మరియు పరిష్కారాలను కడప ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృ ఎత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుంది. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్గా ఉపయోగపడుతుంది.

కొత్త కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, జియో డిస్ట్రిబ్యూషన్ హెడ్ రోహిత్ జైన్ మాట్లాడుతూ, అనుకోని అత్యవసర పరిస్థితుల మధ్య ఆర్థిక భద్రతను అందించడంలో ఇన్సూరెన్స్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, దాని ప్రాముఖ్యత, ప్రయోజనాలపై పరిమిత అవగాహన కారణంగా మన దేశంలో ఇన్సూరెన్స్ అవగాహన మరియు దాని స్వీకరణ తక్కువగానే ఉంది. మా వినియోగదారులకు సమగ్ర పరిష్కారాలను అందించడానికి కట్టుబడిన ఒక కంపెనీగా, మేము భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇన్సూరెన్స్ అవగాహనను పెంచడానికి కృ ఎషి చేస్తున్నాము. మా వినియోగదారుల పరిధిలో మరియు అందరికీ సులభంగా అందుబాటులో ఉండే విధంగా సంబంధిత, వినూత్న ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ పరిష్కారాలు మరియు సేవలను అందించడాన్ని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. కడపలో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడంతో ఇన్సూరెన్స్ అవగాహన మరియు లభ్యతలో అంతరాన్ని తగ్గించేందుకు మరియు దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికి చేరుకుని, వారి ప్రతి ఇన్సూరెన్స్ అవసరాన్ని తీర్చడానికి మేము ఒక అడుగు ముందుకు వేస్తున్నాము. అని పేర్కొన్నారు కొత్తగా ప్రారంభించిన కార్యాలయం, అన్ని రకాల వ్యాపారాల్లో ప్రోడక్టులను అందజేస్తుంది,

అదే సమయంలో వినియోగదారులకు వారి అవసరాలకు అనుగుణంగా సరిపోయే ఉత్తమ శ్రేణి ప్రోడక్టుల గురించి అవగాహన కల్పిస్తుంది. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ప్రోడక్టులు మరియు సంబంధిత సేవలను దేశంలోని ప్రతి భాగానికి సమర్థవంతంగా విస్తరించడానికి మరియు విస్తృ ఎతమైన పంపిణీ మార్గాల ద్వారా సమాజానికి పెద్దమొత్తంలో మేలు చేయాలనే ఒక నిర్ణయానికి కట్టుబడి ముందుకు సాగుతోంది.

## 17వ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ 2024




బెంగుళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ 2024 సంవత్సరానికి 17వ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్‌ను ప్రారంభించడం పట్ల ఆనందంగా ఉంది. ఈ పోటీ 2024 జనవరి 5 నుండి 31వ తేదీ వరకు యువర్ థీమ్‌తో ఎంట్రీలకు తెరవబడుతుంది. డ్రీమ్ కార్, దేశం నలుమూలల నుండి పిల్లలను వారి డ్రీమ్ కార్లను వివరించడం, స్కెచ్ చేయడం ద్వారా వారి సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆహ్వానిస్తోంది. ఈ పోటీ యువ ఆవిష్కర్తలు, ఆలోచనాపరులు, కలలు కనేవారి సృజనాత్మకతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది చలనశీలత యొక్క భవిష్యత్తు గురించి వారి ఆలోచనలను పంచుకునే అవకాశాన్ని పిల్లలకు ఇవ్వడమే కాకుండా, వారి కలలను ఊహించడానికి, కొనసాగించడానికి వారిని ప్రోత్సహిస్తుంది.

15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తెరిచి ఉంటుంది, ఈ పోటీలో మూడు వయస్సు కేటగిరీలు ఉంటాయి: కేటగిరీ 1 (7 సంవత్సరాల వరకు), కేటగిరీ 2 (8-11 సంవత్సరాలు), మరియు కేటగిరి 3 (12-15 సంవత్సరాలు). ఈ పోటీ జాతీయ మరియు గ్లోబల్ లెవెల్స్లో జరుగుతుంది. జాతీయ పోటీ జనవరి 2024 నుండి జరుగుతుంది, ఇక్కడ తొమ్మిది మంది విజేతలు (ప్రతి వర్గం నుండి ముగ్గురు) వరల్డ్ కాంటెస్ట్‌లో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు. విద్యాపరమైన గ్రాంట్‌ను పొందే అవకాశాన్ని పొందుతారు. టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ యొక్క 16వ ఎడిషన్ దేశవ్యాప్తంగా ఎంట్రీలతో అద్భుతమైన స్పందనను పొందింది.

ముఖ్యంగా, భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్కు చెందిన యువ కళాకారిణి, జాతీయ పోటీ విజేత శృతి మనోజ్ఞ ప్రపంచ పోటీలో ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ ఫైనలిస్ట్ అవార్డును సాధించారు. శృతి 12-15 సంవత్సరాల వయస్సు విభాగంలో ఆమె సాధించిన అసాధారణ విజయానికి గుర్తింపుగా నగదుతో రివార్డ్ చేయబడింది.

## 15 వరకు ఇండియా స్కిల్స్ పోటీ నమోదు




న్యూఢిల్లీ : మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలోని నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, లక్షలాది మంది పాల్గొనే అంచనాతో పాన్-ఇండియా పోటీ అయిన ఇండియా స్కిల్స్ 2023-24ని నిర్వహిస్తోంది. ఆశావహులు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ అనేక నైపుణ్యాలను జరుపుకోవడానికి ప్రయత్నిస్తుంది, అవకాశాలతో నిండిన భవిష్యత్తును ఊహించుకోవడానికి వ్యక్తులను శక్తివంతం చేస్తుంది. రాష్ట్రాలు/యూటీల అంతటా పాల్గొనే వారి నుండి అధిక స్పందన, పెరుగుతున్న ఆసక్తిని పరిశీలిస్తే పోటీకి సంబంధించిన రిజిస్ట్రేషన్ గడువు 15 జనవరి 2024 వరకు పొడిగించబడింది. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే గౌరవప్రదమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి అనుగుణంగా, ఈ పోటీ 'అమృత్ పీఢి'కి విలక్షణమైన అవకాశాన్ని అందిస్తుంది, సంప్రదాయ/కొత్త ఉద్యోగ పాత్రలలో ఉపాధి, డొమైన్ నైపుణ్యాలను ప్రదర్శించడానికి. ప్రపంచ స్థాయిలో వారి నైపుణ్యాలు. ఈ పోటీ నైపుణ్యాలు, నైపుణ్యం యొక్క శక్తివంతమైన వేడుకగా నిలుస్తుంది, ఇది నైపుణ్యం అంతరాన్ని తగ్గించి, యువత ప్రపంచ స్థాయి ప్రమాణాలు, శ్రేష్ఠత, ఉత్పాదకతలను సాధించడంలో సహాయపడే ఒక బలమైన వేదిక. పొడిగించిన కాలక్రమం అభ్యర్థుల నుండి పెరుగుతున్న ఆసక్తికి అనుగుణంగా ఉంటుంది.

సంభావ్య పాల్గొనే వారందరికీ వారి రిజిస్ట్రేషన్లను పూర్తి చేయడానికి, ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌లో భాగం కావడానికి తగిన సమయం ఉండేలా చేస్తుంది. ఈ గ్రాండ్ ఈవెంట్ కోసం రిజిస్ట్రేషన్ స్కిల్ ఇండియా డిజిటల్ వెబ్‌సైట్‌లో ప్రారంభమైంది, దేశవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులను వారి ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఆహ్వానిస్తోంది. 2024లో ఫ్రాన్స్‌ని లియోన్లో జరిగే వరల్డ్ స్కిల్స్ పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించడంతోపాటు, జిల్లా, రాష్ట్రం, జోనల్, జాతీయ స్థాయిలలో ఈ పోటీ కొన్ని దశల ద్వారా సాగుతుంది.

## నియో లైఫ్‌స్టైల్ డిస్‌ప్లేలను ప్రారంభించిన సామ్ సంగ్




హైదరాబాద్ సామ్ సంగ్ ఎలక్ట్రానిక్స్ 2024 కి ముందుగా తన తాజా లైఫ్‌స్టైల్ డిస్ప్లే శ్రేణులను ప్రకటించింది. తదుపరి తరం ఏఐ ప్రాసెసర్ను పరిచయం చేయడం ద్వారా స్మార్ట్ డిస్ప్లే సామర్థ్యాల అవగాహనను పునర్నిర్వచించటానికి సి ద్ధంగా ఉన్న ఏఐ స్క్రీన్ యుగాన్ని ప్రారంభించేం దుకు కూడా ఈ ప్రకటన ఉపయోగపడుతుంది. మెరుగైన పిక్చర్ మరియు సౌండ్ క్వాలిటీని తీసుకురావడంతో పాటు, కొత్త శ్రేణులు విని యోగదారులకు సామ్ సంగ్ నాక్స్ ద్వారా భద్రపరచబడిన ఏఐ-శక్తితో కూడిన ఫీచర్లను అంది స్తాయి, వ్యక్తిగత జీవనశైలిని ప్రేరేపించడం, శక్తి వంతం చేయడంపై దృ ఎష్టి సారిస్తాయి.

ఇప్పుడు మనం హైపర్ కనెక్ట్ చేయబడిన యుగంలో జీవిస్తున్నాం, ఇది ఇకపై నాణ్యమైన దృ ఎశ్య అనుభవాలను అందించడం మాత్రమే కాదు. ఈ డిస్ప్లేలు స్క్రీన్పై మరియు వెలుపల మన జీవి తాలను మెరుగుపరు స్తాయి అని సామ్ సంగ్ ఎలక్ట్రానిక్స్ విజువల్ డిస్ప్లే బిజినెస్ ప్రెసిడెంట్, హెడ్ ఎస్ డబ్ల్యూ యోంగ్ అన్నారు. సామ్ సం గ్ యొక్క ఏఐ స్క్రీన్లు, ఆన్-డివైస్ ఏఐ సాంకే తికతతో నడిచేవి, వినియోగదారుల ఇళ్లు కేం ద్రంగా ఉండేలా రూపొందించబడ్డాయి, వినియో గదారులకు మరింత సౌకర్యవంతమైన, విభిన్న మైన జీవనశైలిని అందించడానికి అన్ని అనుకూ ల పరికరాలను కనెక్ట్ చేస్తాయి అని అన్నారు.

### 14, 15 తేదీల్లో మీ జీ తెలుగులో

## బావ మరదళ్ల సరదా సంక్రాంతి




హైదరాబాద్ : తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకునే మకర సంక్రాంతి పండుగను మరింత సరదాగా మార్చేందుకు జీ తెలుగు సిద్ధమైంది. అంబరాన్నంటే సంబరాల పండుగ వేళ మరింత వినోదం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలతో మీ ముందుకు వచ్చేస్తోంది జీ తెలుగు. భోగి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని ఆదివారం, సోమవారం అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునే సరదా, వినోదం మేళవించిన ఒకటి కాదు రెండు ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేయనుంది. తెలుగు ప్రజల పెద్ద పండుగ వేళ తమ అభిమాన నటీనటుల ప్రదర్శనలు, అల్లరి, వినోదం, ఆటపాటలతో సాగే సంక్రాంతి సంబరాలను ఈ సంక్రాంతి కానుకగా తన వీక్షకులకు అందించేందుకు సిద్దమైంది. రెండు రోజుల మెగా సంక్రాంతి ప్రత్యేక వేడుక - 'పండగంటే ఇట్టా వుండాల బావ మరదళ్ల సరదా సంక్రాంతి' జనవరి 14 మరియు 15 తేదీలలో వరుసగా సాయంత్రం 06:00 మరియు ఉదయం 10:00 గంటలకు జీ తెలుగులో మాత్రమే! వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఓకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరువుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాల జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది.

యాంకర్ రవి, వర్షిణి , ప్రముఖ నటుడు రాజ శేఖర్, ఆయన సతీమణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా వాతావరణాన్ని తేలికపరచడానికి అంత్యాక్షరి పోటీ నిర్వహించగా, అందులో పడమటి సంధ్యారాగం సీరియల్ నటీనటులు, గాయనీ గాయకుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతుంది. ఇక, ఆ తర్వాత డ్రామా జూనియర్ కిడ్స్ రాజ శేఖర్, జీవితలకు అంకితమిస్తూ చేసిన స్కిట్ అందరినీ భావోద్వేగానికి గురిచేయడం ఖాయం.

## నైకా నేచురల్స్ నుండి కొత్త రోజ్‌మేరీ నియాసినామైడ్, సల్ఫేట్-ఫ్రీ హెయిర్ కేర్




శక్తివంతమైన సహజ పదార్థాలకు ప్రసిద్ధి చెందిన వినూత్న సౌందర్య పరిష్కారాలలో అగ్రగామి అయిన నైకా నేచురల్స్, రోజ్‌మేరీ, సహజంగా ఉత్పన్నమైన నియాసినమైడ్ యొక్క డైనమిక్ ద్వయాన్ని కలిగి ఉన్న తన తాజా హెయిర్‌కేర్ శ్రేణిని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ పవర్-ప్యాక్డ్ కాంబినేషన్ మీ జుట్టు సంరక్షణ దినచర్యను మెరుగుపరిచేందుకు రూపొందించబడుతుంది. ఆరోగ్యకరమైన, మందపాటి జుట్టు కోసం సహజమైన శ్రేష్ఠత, అత్యాధునిక సహజంగా ఉత్పన్నమైన సైన్స్ యొక్క కలయికను అందిస్తుంది. నైకా నేచురల్ రోజ్‌మేరీ, సహజంగా ఉత్పన్నమైన నియాసినామైడ్ రేంజ్‌లో షాంపూ, హెయిర్ మాస్క్ ఉన్నాయి. ఇవి జుట్టు సమ స్యలను సమగ్రంగా పరిష్కరించే లక్ష్యంతో ఉన్నాయి. రోజ్ మేరీ, సహజంగా ఉత్పన్నమైన నియాసినామైడ్ ద్వారా సెల్యులార్ టర్నోవర్, రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా ఈ శ్రేణి ప్రత్యేకంగా అధునాతన జుట్టు పెరుగు దలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఫోలికల్స్‌లోకి పోషకాల ఇన్ఫ్యూషన్ ముఖ్యంగా రోజ్మేరీలో ఉండే కార్నోసిక్ యాసిడ్ దట్టమైన, మందమైన తాళాలను ప్రోత్సహించడానికి దోహదం చేస్తుంది.

రోజ్ మేరీ యొక్క యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వారి అద్భుతంగా పనిచేస్తాయి. కాబట్టి దురద, పొడి స్కాల్ప్‌కు వీడ్కోలు అదనంగా, సహజంగా ఉత్పన్న మైన నియాసినామైడ్,రోజ్‌మేరీతో కలిపి, జుట్టు యొక్క సహజ కెరాటిన్ ఉత్పత్తిని పెంచుతుంది. జుట్టు పెరుగుదల మొత్తం ప్రక్రియను మరింత మెరుగుపరు స్తుంది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు కుదుళ్లకు తగినంత ఆక్సిజన్ ప్రవాహాన్ని అందిస్తాయి.

## ఆకట్టుకునే 'వేర్ డిడ్ ఐ లీవ్ మై పర్దా' టెలిప్లే




విభజన ... విలువైన జీవితాల నష్టం మరియు తరాల గాయం యొక్క జ్ఞాపకాలను తిరిగి తెస్తుంది. ప్రఖ్యాత నటుడు, థియేటర్ డైరెక్టర్ మరియు నాటక రచయిత సోహైలా కపూర్ కుటుంబం కూడా దీని ప్రభావం చూసింది . ఆమె సోదరుడు, చిత్రనిర్మాత శేఖర్ కపూర్ ఒకసారి తన తల్లి తన పిల్లల ప్రాణాలను కాపాడటానికి విభజన సమయంలో రైలులో చనిపోయినట్లు నాటకం ఆడిందని వెల్లడించారు. మహేశ్ దత్తాని యొక్క ప్రశంసలు పొందిన నాటకం, 'వేర్ డిడ్ ఐ లీవ్ మై పర్దా'లో విభజన నుండి బయటపడిన సోహైలా దాని ఇతివృ ఎత్తం తో తనను తాను చూసుకున్నారు. ఈ జీ థియేటర్ టెలిప్లే ఇప్పుడు తెలుగులో అందుబాటులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ, దక్షిణాది బలమైన సాంస్కృ ఎతిక ఉనికిని కలిగి ఉన్నందున ఈ నాటకం ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణలలో ఆకట్టుకుంటుంది. మంచి పని భారతదేశ వ్యాప్తంగా ప్రసారానికి అర్హమైనది, మరియు ఈ నాటకం దానికి నిదర్శనం.కళల పట్ల ఆసక్తి ఉన్నవారి జీవితాల్లో థియేటర్ ఎల్లప్పుడూ సంబంధితంగా ఉంటుంది అని అన్నారు . నా పాత్ర నాజియా ఒక యువ నటిగా తప్పించుకున్నట్లు వివరించే సన్నివేశం లోతుగా ప్రతిధ్వనించింది. నా స్వంత కుటుంబం నుండి వచ్చిన కథ ఇది అని అన్నారు.

### ట్రెడిషనల్ మెడిసిన్ మాడ్యూల్ 2ను

## ప్రారంభించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ



న్యూఢిల్లీ : ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈరోజు ఐసిడి 11, ట్రెడిషనల్ మెడిసిన్ మాడ్యూల్ 2ని ప్రారంభించడంతో, దాని అమలుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐసిడి-11 వర్గీకరణలో ఆయుర్వేదం, సిద్ధ, యునాని వైద్యం ఆధారంగా వ్యాధులకు సంబంధించిన డేటా, పదజాలం చేర్చబడ్డాయి. ఈ ప్రయత్నంతో, ఆయుర్వేదం, యునాని, సిద్ధ వైద్యంలో వ్యాధులను నిర్వచించే పదజాలం ఒక కోడ్‌గా సూచించబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యాధి వర్గీకరణ సిరీస్ ఐసిడి-11లో చేర్చబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఐసిడి-11 సిరీస్ యొక్క టిఎం-2 మాడ్యూల్ క్రింద ఆయుర్వేద, సిద్ధ, యునాని వ్యవస్థలలో ఉపయోగించే వ్యాధుల వర్గీకరణను సిద్ధం చేసింది. ఈ వర్గీకరణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆయుష్ మంత్రిత్వ శాఖ మధ్య దాతల ఒప్పందం కూడా ముందుగా సంతకం చేయబడిం ఇండియా హాబిటాట్ సెంటర్లో ఐసిడి-11, టిఎం మాడ్యూల్-2ను ప్రారంభించిన కేంద్ర ఆయుష్, మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజపర మహేంద్రభాయ్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచ ప్రమాణాలతో ఆయుష్ వైద్యాన్ని సమగ్రపరచడం ద్వారా ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐసిడి-11, మాడ్యూల్ 2 ఆధారంగా భవిష్యత్తులో ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రజారోగ్య వ్యూహాన్ని సిద్ధం చేస్తుందని, జాతీయంగా, అంతర్జాతీయంగా అమలు చేస్తుందని సెక్రటరీ (ఆయుష్) వైద్య రాజేష్ కోటేచా తెలిపారు. టిఎం మాడ్యూల్ 2 తయారీ ప్రయాణంపై సెక్రటరీ ఆయుష్ ఒక ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మక ప్రదర్శనను అందించారు.

## ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

**ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు**

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామవార్డు సచివాలయ పరిధిలో పనిచేసే ఎనర్జీ అసిస్టెంట్స్ వివిధ సమస్యలతో సతమతమైతున్న సమయంలో ఎనర్జీ అసిస్టెంట్స్ అందరూ ఉద్యమానికి సిద్ధమైన తరుణంలో సీఎండి విజయానంద్ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుని ఇచ్చిన మాట ప్రకారం గురువారం వారి సంఘ నాయకులతో విద్యుత్ సౌధ లో సమావేశం ఏర్పాటు చేశారు. విజయవాడలోని విద్యుత్ సౌధలో జరిగిన ఈ సమావేశానికి ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జనరల్ సెక్రటరీ ఓబులేష్, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అర్లయ్య, ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.వి.మంజునాథ్, కోశాధికారి పి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎనర్జీ అసిస్టెంట్లు పక్షాన హాజరైన ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయంలో భాగంగా ఉన్న ఎనర్జీ అసిస్టెంట్స్ సంబంధించి తక్షణమే ప్రొబేషన్ డిక్లరేషన్ కానీ వారికి ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని, అందరికీ సర్వీస్ రిజిస్టర్లు ఓపెన్ చేయాలని, విద్యుత్ ఉద్యోగులకు అమలు చేసే మెడికల్, కన్వేయన్స్ తదితర అలవెన్సు లు, సాధారణ సెలవులు మంజూరు చేయాలని, ముఖ్యమైన సమస్యలు పరిష్కరించాలని సీఎండీ విజయానంద్, వివిధ స్థాయిల్లో గల అధికారుల సమక్షంలో కోరగా సీఎండీ చాలా సానుకూలంగా స్పందించారు. ఎనర్జీ అసిస్టెంట్లు కు సంబంధించి అర్హత కలిగిన మిగిలిన వారందరికీ వెంటనే ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని, దానికి ఒక వారం లోపు ఉత్తర్వులు పంపాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఎనర్జీ స్టంట్ కి వెంటనే వారికి సర్వీస్ రిజిస్టర్ ఓపెన్ చేయాలనీ రాష్ట్రంలోని అందరూ జిల్లా అధికారులకు ఆదేశాలు పంపాలని తెలిపారు. ఎనర్జీ అసిస్టెంట్లు సచివాలయం టు సచివాలయం 5% కి మించకుండా బదిలీలు చేపట్టాలని ఆదేశించారు. ఎనర్జీ అసిస్టెంట్స్ కు జూనియర్ లైన్ మెయిన్స్ కు చెల్లించే కన్వేయన్స్, మెడికల్ అలవెన్సులు చెల్లించేందుకు డిస్కం ఉన్నతాధికారులతో తక్షణమే కమిటీ నియమించి, 15 రోజుల్లోపు నివేదిక తెప్పించుకుని, వచ్చే నెల జీతంతో పాటు కొంత మొత్తం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**తెలంగాణ ప్రభుత్వం**
అటవీ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, పాల్వంచ డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్
**వేలం ప్రకటన**
ఆర్‌సి నెం. 37/2024/బి8 తేది: 10-01-2024
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 2024 సంవత్సరము నందు ఈ దిగువ ఉదహరించిన జీడి మామిడి ఫలసాయమును సేకరించుటకు పాల్వంచ డివిజనల్ అటవీ అధికారి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని తేది: 29-01-2024 పాల్వంచ డివిజనల్ అధికారి వారి కార్యాలయమునందు ఉ॥ 11.00 గం॥లకు బహిరంగ వేలము జరుపబడును. ప్రదేశం: కంపార్ట్‌మెంం నెం. 296, నారంవారి గూడెం రిజర్వ్ ఫారెస్ట్, అచ్యుతాపురం బీట్, దమ్మపేట రేంజ్. బిట్ నెం. 1 నుండి 3.విస్తీర్ణం: 546.00 హెక్టార్లలో. చెట్ల వివరములు 1230. వేలం నిబంధనలు: వేలం తెలంగాణ ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ నిబంధనలు నోటిఫికేషన్ నెంబరు తేది: 08-06-1970 మరియు ఫారెస్ట్ ట్రాన్సిట్ రూల్స్, 1970 ప్రకారం జరుపబడును. తదుపరి వివరాలకు పై కార్యాలయములో సంప్రదించగలరు.
DIPR.RO.No.2457-DP/CL/Advt/1/2023-24, Dt : 11-01-2024 సం/- ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, పాల్వంచ

Muthoot Finance
**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్** GSTN - 36AABCT0343B1ZZ
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com
కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలాసే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **22.01.2024 ,10 AM**అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.
**2వ వేలం తేదీ : 29.01.2024, 04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి. నెం. 6-4-88, 1వ అంతస్తు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా) (1627)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- భద్రచలం(4223- MSL- 18691, 18783, కొత్తగూడెం-బార్లిపేట్(4357- MHL- 313, 2772, MSL- 15316, 15394, మణుగూరు-(TE(4602- MSL- 16519, 16656, 16723,
**2వ వేలం తేదీ : 29.01.2024, 02:00PM , వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162, మొదటి అంతస్తు, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా) (4265)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సత్తుపల్లి-(AP(3138- BVS- 2, MSL- 16443, వైర-(TE(4751- MHL- 1123, వైరారోడ్-ఖమ్మం(4265- MSL- 17628,
గమనిక:- వేలం వేసే తేదీ (22.01.2024 ) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి
For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62
Place : వరంగల్
Date : 12.01.2024

Keertana **కీర్తన ఫిన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ - ఆక్షన్ నోటీసు**

దిగువ శాఖల నుండి లోన్ తీసుకున్న రుణగ్రహీతలు గడువు తేదీ లోపు లోన్ తిరిగి చెల్లించని కారణంగా ఆక్షన్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆక్షన్ నోటీసు అందుకున్నాక కూడా సదరు బారోవర్స్ వారి లోన్ తిరిగి చెల్లించని కారణంగా, ఆయా లోన్స్ కి సంబంధించిన నగలు మొదట 12-Jan-24న వారు తీసుకొన్న శాఖలో ఆక్షన్ చేయడం జరుగుతుంది ఎదైనా కారణం చేత అక్కడ జరుగక పోతే 13-Jan-24 న మధ్యాహ్నం 12 గంటల సమయంలో పట్నం బజార్ లోని కీర్తన బ్రాంచ్ నందు ఆక్షన్ చేయవలెనని నిర్ణయించి ఈ నోటీసు ద్వారా తెలియచేయడమైనది. ఆక్షన్ చేయు బ్రాంచ్ అడ్రస్: డోర్ No.23-6-1, 1st Floor, పట్నంబజార్, శివాజీ విగ్రహం దగ్గర, గుంటూరు-522003.

Addanki_KL:169747,169828,169833,226266,226279,226282,239831,244883,KL251723,KL251733,KL251746,KL251772,KL254953,KL254987,KL255037,KL320999,KL321632,KL321838,KL325873,KL326205,KL328286,KL328928,KL328960,KL330845,KL332120,KL333387,KL337067,KL337360,KL337911,KL341558,KL341782,KL342149,KL342524,KL343684,KL344079,KL347014,KL348216,KL348838,KL348960,KL351317,KL352435,KL352581,KL353095,KL353281,KL354150,KL359104,KL362449,KL363028,KL363804,KL364231,KL365665,KL368483,KL368983,KL372801,KL372882,KL382156,KL388905,KL391125,KL391347,KL392171,KL392474,KL393313,KL393315,KL393398,KL393406,KL393668,KL394183,KL395271,KL395357,KL395359,KL395361,KL395467,KL395696,KL396983,KL396985,KL397250,KL397533,KL397569,KL398829,KL399284,KL399346,KL399380,KL399382,KL399384,KL399440,KL400090,KL400363,KL400373,KL400492,KL400520,KL400674,KL400676,KL400698,KL401044,KL401106,KL401146,KL401249,KL402628,KL402806,KL402831,KL402835,KL402845,KL402847,KL402896,KL402932,KL402934,KL402938,KL404356,KL404398,KL404430,KL405029,KL406199,KL406476,KL406522,KL406524,KL406530,KL406532,KL406534,KL406536,KL408055,KL412176,KL412190,KL416940,KL418721,KL421888,KL455479,KL455487,KL455491,KL455497,KL455507,KL455509,KL455529,KL455565,KL455569Tallapudi_KL:167271,167317,167394,167413,225786,229551,230990,234083,240398,KL250119,KL250881,KL250891,KL256245,KL256424,KL261143,KL261317,KL262220,KL269136,KL277529,KL320458,KL321443,KL323620,KL324321,KL326529,KL327259,KL328802,KL333638,KL338214,KL338242,KL341450,KL341778,KL342308,KL347755,KL348047,KL349651,KL350172,KL351033,KL351543,KL351990,KL356650,KL359639,KL360127,KL360247,KL360318,KL360578,KL360653,KL363933,KL367277,KL368324,KL373062,KL373110,KL391218,KL392177,KL392193,KL392233,KL392282,KL393290,KL393294,KL393296,KL393336,KL393339,KL393664,KL393932,KL393965,KL393967,KL393969,KL394149,KL394151,KL394153,KL394157,KL394161,KL394247,KL394265,KL394271,KL394273,KL394279,KL394285,KL394289,KL394



# రామ మందిర ప్రారంభానికి భాజపా కురువృద్ధుడు

దిల్లీ: అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి భాజపా కురువృద్ధుడు ఎల్కే ఆద్వాణీ హాజరవుతారని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్పీ) వెల్లడించింది. మురళీ మనోహర్ జోషి హాజరవుతారో, లేదో అనే అంశంపై మాత్రం స్పష్టత లేదని వీహెచ్పీ అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆలోక్ కుమార్ గురువారం తెలిపారు. జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవానికి ఆద్వాణీ జీ హాజరవుతానని చెప్పారు. అవసరమైతే.. ఆయన కోసం మేం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. జోషీ కూడా రామ మందిరం ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రయత్నిస్తానన్నారు అని తెలిపారు. అయోధ్య రామమందిరం ఉద్యమానికి ఊపిరులూది ఉప్పెనలా మార్చిన ఎల్కే ఆద్వాణీ, మురళీ మనోహర్ జోషిలు రామ మందిర కార్యక్రమానికి హాజరు కావడం లేదంటూ గతంలో వార్తలు వచ్చాయి. ఆద్వాణీ, జోషీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారిద్దరినీ రామాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరుకావద్దని విజ్ఞప్తి చేశాం. మా వినతిని వారిద్దరూ అంగీకరించారు అని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ డిసెంబర్ 18న మీడియాకు వెల్లడించగా.. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో డిసెంబర్ 20న ఆలోక్ కుమార్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అయోధ్య రామమందిరంలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించారు. ప్రస్తుతం ఎల్కే ఆద్వాణీకి 96 ఏళ్లు కాగా, జోషికి 89 సంవత్సరాలు.



# ఒకే దేశం- ఒకే ఎన్నికకు దీదీ నో

- జమిలి ఎన్నికలతో ఏకీభవించడం లేదు..!
- కోవింద్ కమిటీకి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ లేఖ

కోల్కతా: లోక్సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలకు ఉద్దేశించిన ఒకే దేశం- ఒకే ఎన్నిక భావనతో ఏకీభవించడం లేదని పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్నాథ్ కోవింద్ కమిటీ కి ఈమేరకు లేఖ రాశారు. ఈ తరహా విధానం భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వాన్ని అనుమతించే వ్యవస్థగా చెప్పారు. నేను నిరంకుశత్వానికి వ్యతిరేకం. అందుకే జమిలి ఎన్నికలకూ దూరం అని మమతా తెలిపారు.

జమిలి ఎన్నికల విషయంలో మీ సూత్రీకరణ, ప్రతిపాదనలతో విభేదిస్తున్నాం. ఈ కాన్సెప్ట్ స్పష్టంగా లేదు. భారత రాజ్యాంగం ఒకే దేశం- ఒకే ప్రభుత్వం అనే భావనను అనుసరించడం లేదు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కారణాల వల్ల తమ ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేయకపోవచ్చు. గత 50 ఏళ్లలో లోక్సభ అనేకసార్లు ముందస్తుగా రద్దయ్యింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందస్తుకు వెళ్లాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి చేయరాదు. ఇలా చేస్తే.. ఐదేళ్ల పాలన విషయంలో ఓటర్ల ఎన్నికల విశ్వాసాన్ని ప్రాథమికంగా ఉల్లంఘించడమే అవుతుంది అని మమతా పేర్కొన్నారు.

ఒకే దేశం- ఒకే ఎన్నిక కోసం గతేడాది సెప్టెంబరులో మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ పార్టీలు, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. ప్రజల నుంచీ సలహాలు, సూచనలను ఆహ్వానించింది. ఇప్పటివరకు 5వేలకు పైగా ఈ-మెయిళ్లు వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# కాంగ్రెస్‌లో కుమ్ములాటలు మొదలు

- 2028లో అధికారం బీఆర్ఎస్‌దే
- రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారు
- ఓటమి గురించి బాధ పడాల్సిన అవసరం లేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్లో అవుడే కుమ్ములాటలు మొదలయ్యాయని, 2028లో అధికారం మళ్లీ బీఆర్ఎస్దే అని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం.. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంపై జరిగిన సమీక్షా సమావేశంలో కడియం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 1978 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో రకరకాల రాజకీయ మార్పులు చోటు చేసుకున్నాయి. ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తెచ్చినా 1989లో ఓడిపోయారు. మళ్ళీ 1994లో కాంగ్రెస్ను ప్రతిపక్ష హోదా దక్కకుండా ఓడించారు. రాష్ట్రంలో ఇప్పుడు కూడా ప్రజలు మార్పు కోరుకున్నారు. రాజకీయాల్లో ఇది సహజం. ఓటమి గురించి ఎక్కువ భాధ పడాల్సిన అవసరం లేదు. భవిష్యత్ మనదే. 2028లో అధికారం బీఆర్ఎస్దే. కాంగ్రెస్లో అవుడే కుమ్ములాటలు మొదలయ్యాయి. పొంగులేటి తానే నెంబర్ 2 అంటున్నారు. భట్టికి సీఎం పదవి రాలేదని ఆయన భార్య వాపోతున్నారు. కాంగ్రెస్లో ఎవరికి వారే యమునా తీరే. కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చే పరిస్థితి ఉండదు. కేటీఆర్, హరీష్ రావులు కృష్ణార్జునులు. వారు కలిసికట్టుగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి. కార్యకర్తలకు అగ్రనాయకత్వం అందుబాటులో ఉండాలి. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత లేదు. దళిత బంధు కింద కేసీఆర్ పది లక్షలు ఇస్తే.. దాన్ని పన్నెండు లక్షల రూపాయలకు పెంచుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టింది. గతంలో ఎంపికైన దళిత బంధు లబ్దిదారులకు సాయాన్ని ఆపాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గం. దళితులతో రాజకీయ చెలగాటం తగదు. మహబూబాబాద్లో కష్టపడి పనిచేసి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకుందామని కడియం వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కూడా ఈ సమావేశంలో మాట్లాడారు. భారీగా హాజరైన ఈ కార్యకర్తలను చూస్తుంటే మనం ఓడిపోలేదనిపిస్తోంది. దళిత బంధుపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నాయకులమంతా కలిసికట్టుగా నిలదీద్దాం. అసెంబ్లీ ఎన్నికల ఓటమిని మరచిపోయి పార్లమెంటు ఎన్నికల్లో గట్టిగా పని చేసి గెలుద్దాం. గిరిజనుల్లో ఉన్న కొన్ని అపోహలు తొలగించి తిరిగి వారి మద్దతు బీఆర్ఎస్కు కూడగట్టేలా ప్రయత్నం జరగాలన్నారు. అభిప్రాయపడ్డారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నేతలు కూడా అనుకోలేదు. కొన్ని చిన్న చిన్న పొరపాట్లతో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు ఇచ్చిన ఘనత కేసీఆర్దే. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కూడా కేసీఆర్ సర్కార్దే. మనం చేసినవి సరిగా చెప్పలేకపోయాం. జరిగిందేదో జరిగింది. ఇక పార్లమెంటు ఎన్నికలపై ద్రుష్టి సారిద్దాం. నేతలంతా సమన్వయంతో పని చేసి మహబూబాబాద్లో బీఆర్ఎస్ను గెలిపిద్దాం అని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్‌కి ముందుంది
# ముసళ్ల పండగ

- ఎప్పుడూ జాతీయ దృక్పథంతో వ్యవహరించని పార్టీ అది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ జాతీయ దృక్పథంతో వ్యవహరించలేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధార్మిక కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరిస్తోంది. ఆ పార్టీ.. హిందూ వ్యతిరేక ధోరణి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. రామమందిర ప్రాణప్రతిష్ఠ జరుగుతుంటే వారికి కంటగింపుగా ఉంది. దేశంలో రోజు రోజుకూ ఆధ్యాత్మికత పెరుగుతోంది. అయోధ్యకు రావడం లేదని కాంగ్రెస్ పార్టీ చెప్పడం.. రాజకీయ దృక్పథంతో తీసుకున్న నిర్ణయమే. ఆ పార్టీ ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. సరయూ నదిలో ప్రాణాలు కోల్పోయిన అమరుల ఆత్మలకు 22న శాంతి చేకూరుతుంది. జీ20, పార్లమెంట్, అఖిలపక్షం, ఎన్నికల కమిషన్ సమావేశాలను కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది. ఇలా చేయడం వారికి అలవాటుగా మారింది. ఆ పార్టీకి ముందుంది ముసళ్ల పండగ అని వ్యాఖ్యానించారు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

- ఉత్తర భారతంలో ప్రకంపనలు
- ఇళ్ల నుంచి జనం పరుగులు



అఫ్గానిస్థాన్లో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో మన దేశ రాజధాని దిల్లీ సహా ఉత్తర భారత దేశంలోని పలు ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. ఈ క్రమంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. దిల్లీ పరిసర ప్రాంతాల్లో ఇంట్లోని ఫర్నిచర్ కదిలినట్లు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం 2గంటల 50 నిమిషాలకు భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ తెలిపింది. ఈ భూకంపం కాబుల్కు 241 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైనట్లు పేర్కొంది. మరోవైపు పాకిస్థాన్లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6 తీవ్రతతో భూమి కంపించినట్లు ఆ దేశ వాతావరణ శాఖ తెలిపింది. భూకంప కేంద్ర హిందూకుశ్ ప్రాంతానికి 213 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొంది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ రిలీజ్ అయ్యింది. ఈనెల 18 వరకూ నామినేషన్ల స్వీకరిస్తారు. ఈనెల 29న పోలింగ్, అదే రోజు సాయంత్రం ఫలితాలు విడుదల చేస్తారు. ఎమ్మెల్యేల కోటాలో ఈ ఎమ్మెల్సీల ఎన్నికలు జరుగుతున్నాయి. రెండు సీట్లకు విడి విడిగా నోటిఫికేషన్లను జారీచేయనున్నారు. బీఆర్ఎస్ కు చెందిన కడియం శ్రీహరి, కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా ఎన్నిక అవడంతో తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు చేశారు.

# వ్యూహం సినిమాపై ముగిసిన వాదనలు తీర్పు రిజర్వ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాంగోపాల్ వర్మ దర్శకత్వం వహించిన వ్యూహం సినిమా విడుదలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో శుక్రవారం తీర్పును వెలువరించనుంది. వ్యూహంకు సీబీఎఫ్సీ జారీ చేసిన సర్టిఫికెట్ను నిలిపివేస్తూ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని ఆ సినిమా నిర్మాత తరపు న్యాయవాది హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఏపీలో ఎన్నికలపై ప్రభావం ఉంటుందనుకుంటే, తెలంగాణలోనైనా విడుదలకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిపై తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీసేలా చిత్రీకరించిన వ్యూహం సినిమా ప్రదర్శనకు




సీబీఎఫ్సీ ధ్రువీకరణ పత్రం జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ లోకేశ్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌కే దక్కనున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలు!

- భారీగా ఆశావహులు
- అభ్యర్థుల ఎంపికపై స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు
- కోదండరాం, విద్యాసంస్థల అధినేత జాఫర్ జావిద్, మస్కతి డైరీ యజమాని మస్కతిలలో ఇద్దరికి చాన్స్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. గవర్నర్ కోటా, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవులతో పాటు పోటీ చేయాల్సిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై పీసీసీ కసరత్తు చేస్తోంది. సీఎం రేవంతడ్డి దావోస్ వెళ్లేటప్పటికి కొన్ని నామినేటెడ్ పదవులకు నాయకుల ఎంపిక పూర్తి చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో మండలి సభ్యుల ఎంపిక కోలాహలం మొదలైంది. ఆరు ఎమ్మెల్సీలకు అభ్యర్థుల ఎంపికపై స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే కసరత్తు చేస్తున్నారు. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా నియమితులయ్యే నాయకులు ఏదో ఒక రంగంలో సమాజ సేవ చేసిన వారై ఉండాల్సి ఉంది. గత ప్రభుత్వం ఈ కోటా కింద ఇద్దరి పేర్లను ప్రతిపాదించగా, గవర్నర్ వాటిని తిప్పి పంపారు. దీంతో కొత్త ప్రభుత్వం గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ఎంపిక చేసే ముందు అన్ని విధాలా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడొకరు తెలిపారు. ఇందువల్లే గవర్నర్ కోటా కింద రెండు ఎమ్మెల్సీ పదవులకు ఒకరిగా, ప్రొఫెసర్గా విద్యాసేవలు అందించడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం, రెండో ఎమ్మెల్సీ ప్రముఖ విద్యాసంస్థల అధినేత జాఫర్ జావిద్కు కానీ, మస్కతి డైరీ యజమాని మస్కతికి కానీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు రెండు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పాడి కౌశిక్రెడ్డి, కడియం శ్రీహరిలు డిసెంబర్ 9వ తేదీన తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు.

## పనుల కంటే ప్రచారంపై
# ఫోకస్ చేసుంటే గెలిచే వాళ్లం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గిరిజనులకు రిజర్వేషన్ల పెంపుతో పాటు పోడు పట్టాల పంపిణీ సహా అనేక పథకాలు అందించినప్పటికీ ఆ ప్రాంతాల్లోనూ ప్రజలు తమకు పూర్తి మద్దతు ఇవ్వలేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఆ అంశాలపై ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు వెళ్తామని తెలిపారు. తెలంగాణ భవన్లో గురువారం జరిగిన మహబూబాబాద్ లోక్సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ అనుకోలేదని.. అందుకే ఇష్టారీతిన హామీలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని నమ్మి గొప్పగా పనిచేసిన నేతలను కూడా ప్రజలు కూడా తిరస్కరించారని కేటీఆర్ అన్నారు. భారాస హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రత్యర్థులు విమర్శలు చేశారని.. తొమ్మిదిన్నరేళ్లలో 6,47,479 ఇచ్చినట్లు చెప్పారు. దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు 73 శాతం జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. 29 లక్షల పెన్షన్లను 46 లక్షలకు పెంచామని, ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంలో విఫలమయ్యామన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని పనులు కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే గెలిచే వాళ్లమని వ్యాఖ్యానించారు. వందలాది సంక్షేమ



కార్యక్రమాలు అమలు చేసినా ఏనాడూ ప్రజలను లైన్లో నిలబెట్టలేదన్నారు. వారి సౌకర్యం చూశామే తప్ప రాజకీయ ప్రయోజనం, ప్రచారం గురించి ఆలోచించలేదన్నారు.



# మహిళల మద్దతుతో మళ్లీ అధికారంలోకి వైసీపీ

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైఎస్సార్సీపీకి రాష్ట్ర వ్యాప్తంగా మహిళల పూర్తి మద్దతు ఉందని, వారి సహకారంతోనే త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని అనుబంధ విభాగాల రాష్ట్ర కోఆర్డినేటర్, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. తాడేపల్లి లో గురువారం జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షులు పోతుల సునీత, రుతు కళ్యాణి నేతృత్వంలో రాష్ట్ర కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో మహిళా సాధికారత అమలు చేసినట్లు తెలిపారు. కులాలు మతాలకు అతీతంగా మహిళా సాధికారతకు సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. మహిళలకు ఉద్దేశించి రూపొందించిన అన్ని పథకాలూ మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడానికేనని అన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని, దేశ స్థూల ఉత్పత్తి అభివృద్ధికి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి అభివృద్ధిలో మహిళలు ప్రధాన పాత్ర పోషించాలన్నదనే సీఎం జగన్ ఉద్దేశ్యమన్నారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిందని అన్నారు. మొత్తం జనాభాలో 50 శాతం మహిళలు ఉన్నప్పుడు వారికి 30 శాతం కన్నా 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం జగన్ ప్రధాని కలిసిన ప్రతిసారీ మహిళా సాధికారత, రిజర్వేషన్ల గురించి ప్రస్తావించడంతో కల సాకారమయ్యిందని అన్నారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



● రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం ● ఫిబ్రవరి 1న బడ్జెట్‌ని ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ● రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే ఆర్థిక సాయం రెట్టింపు ● మహిళా రైతులకు అందించే కేటాయింపులను రూ.12000 వేల కోట్లకు పెంపు ● ఆదాయపు పన్నులో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని సమాచారం

న్యూఢిల్లీ : ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ని ప్రవేశపెట్టనున్నారు. జనవరి 31వ తేదీన బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యే ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. మహిళా రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపుపి చేయనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్న బడ్జెట్ కావడం వల్ల ఆసక్తి మరింత పెరిగింది. అయితే..ఈ సారి మహిళా రైతులకు కేంద్ర శుభవార్త చెప్పనుందని తెలుస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన పద్దు ప్రవేశపెట్టినప్పుడే ఈ విషయంలో స్పష్టత రానుంది. మహిళా రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి కింద అందించే కేటాయింపులను రూ.12000 వేల కోట్లకు పెంచనున్నట్టు సమాచారం. మధ్యంతర బడ్జెట్‌లో ఈ మేరకు కేటాయింపులు జరిగితే...మహిళా రైతులను ప్రోత్సహించినట్టవుతుందని కేంద్రం భావిస్తోంది. పైగా...ఈ లబ్ధి పొందితే ఆ మహిళలంతా బీజేపీవైపే మొగ్గు చూపే అవకాశముంటుంది. దీంతో పాటు మౌలిక వసతుల అభివృాఎద్ధి కోసం కేంద్రం కేటాయింపులను మరింత పెంచనున్నట్టు తెలుస్తోంది. 2047 నాటికి భారత్‌ని 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఇప్పటికే నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇక ఆదాయపు పన్ను విషయంలో పెద్దగా ఏమీ మార్పులు ఉండకపోవచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# ప్రపంచవ్యాప్తంగా 10 వేల కొవిడ్ మరణాలు



జెనీవా: క్రిస్మస్, థ్యాంక్స్ గివింగ్ సెలవుల్లో ప్రజలు గుమిగూడటంతో పాటు కొత్త వేరియంట్ వల్ల గత నెలలో కొవిడ్ -19 మహమ్మారి వ్యాప్తి పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ వెల్లడిం చారు. మహమ్మారి కారణంగా డిసెంబర్‌లో దాదాపు 10 వేల మరణాలు నమోదయ్యాయని తెలిపారు. కరోనా లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరినవారి సంఖ్య 42 శాతం పెరిగినట్లు చెప్పారు. ముఖ్యంగా ఐరోపా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా దేశాల్లో కరోనా వ్యాప్తి పెరిగినట్టు వెల్లడించారు. మహమ్మారి తీవ్రత అధికంగా ఉన్న సమయంతో పోలిస్తే గత నెల నమోదైన మరణాలు తక్కువే అయినప్పటికీ అవన్నీ నివారించదగినవని టెడ్రోస్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలిపారు. కానీ, వాటిని అధికారికంగా నమోదు చేయడం లేదన్నారు. ఈ విషయంలో అన్ని దేశాలు అప్రమత్తంగా వ్యవహరించి.. బాధితులకు కావాల్సిన చికిత్స అందించాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జేఎన్.1 వేరియంట్ అత్యధికంగా ప్రబలుతోందని టెడ్రోస్ తెలిపారు. ఇది ఒమిక్రాన్ ఉప వేరియంట్ అయినందున.. ఇప్పటికే తీసుకున్న వ్యాక్సిన్లు కొంత వరకు రక్షణనిస్తాయన్నారు. అవసరమైనప్పుడు మాస్కులు ధరించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# రాహుల్ గాంధీ యాత్ర 14న షురూ



న్యూఢిల్లీ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర ' జనవరి 14న మణిపూర్ నుంచి

● మణిపూర్ నుంచి భారత్ జోడో న్యాయ్ యాత్ర ● అధికార బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే లక్ష్యం ● ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్

ప్రారంభం కానుందని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్ పేర్కొన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు. మణిపూర్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా కొనసాగి ముంబయిలో ముగుస్తుందన్నారు. ఈ క్రమంలో యాత్రలో భాగంగా 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ స్థానాలను కవర్ చేయనున్నట్లు చెప్పారు. ఈ యాత్ర కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. అంతేకాదు ఈ యాత్రలో భాగంగా దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలను ప్రస్తావించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు దేశంలో యువత ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని శమా అహ్మద్ ఆరోపించారు. మరోవైపు నిత్యావసరాల ధరలతోపాటు ఇంధన ధరలు కూడా భారీగా పెరిగిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ అబద్ధాలు చెబుతూ సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి విమర్శించారు. దీంతోపాటు పలు చోట్ల ఆదివాసీ, అల్ప వర్గాల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై జరిగిన దాడులకు న్యాయం జరగడం లేదని ఎద్దేవా చేశారు. అంతేకాదు ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇక బ్రిజ్ భూషణ్ విషయంలో ఆధారాలతో సహా తప్పిదాలు జరిగినట్లు ఫిర్యాదులు అందినా కూడా ఇప్పటివరకు అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని శమా అహ్మద్ ప్రశ్నించారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను, పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయంలో సి.ఎస్. సమావేశ మందిరం నుండి డిజిపి, పలు శాఖల ఉన్నత అధికారులు మరియు అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. శాఖల వారీగా ఏర్పాటు చేస్తున్న పోలింగ్ స్టేషన్లు, వాటిలో కనీస మౌలిక వసతుల కల్పన పనులను ఆయన సమీక్షిస్తూ ఈ పనులన్నింటినీ ఈ నెల 25 కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్య, ఉన్నత విద్య, పురపాలక శాఖకు చెందిన పాఠశాలతో పాటు గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృాఎహాలు, పంచాయితీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో ఈ పోలింగ్ స్టేషన్లు పెద్ద మొత్తంలో ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఈ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృాఎష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల నిర్మాణం తప్పని సరిగా చేపట్టాలని, విద్యుత్ సౌకర్యంతో పాటు లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్, త్రాగునీరు, టాయిలెట్లు తప్పని సరిగా ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# అయోధ్యలో ఉగ్రదాడి జరగొచ్చు



● 22 న రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ● అయోధ్యలో ఓ ఉగ్రవాది దాది ఉన్నారని సమాచారం ● అధికారులపై దాడి చేసి అశాంతి సృష్టించే అవకాశం ● పలు చోట్ల దాడులకు ఉగ్రవాదులు వ్యూహరచన ● ఐబీ హెచ్చరికలతో యోగి సర్కార్ అలర్ట్ ● అయోధ్యలో 1500 సీసీ కెమెరాల ఏర్పాటు ● ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌తో అనుసంధానం

అయోధ్య: అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 22వ తేదీన జరగనుంది. వేలాది మంది అతిథులు హాజరవనున్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. అయోధ్యలో ఓ ఉగ్రవాది దాది ఉన్నారని సమాచారం ఇచ్చాయి. రాజకీయ నేతలు, అధికారులపై దాడి చేసి అశాంతి సృాఎష్టించే ప్రయత్నం చేస్తారని తెలిపాయి. ఇజ్రాయెల్- హమాస్ ఘర్షణలో భారత్ ఇజ్రాయెల్ వైపు నిలబడిన సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వ వైఖరి ఉగ్రవాదులు దాడి చేసేందుకు ఉసిగొల్పి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఐబీ హెచ్చరికలతో ఉత్తరప్రదేశ్ అధికారులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రామ జన్మభూమి ప్రారంభ వేడుకల కోసం విధుల్లో ఉన్న భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. అయోధ్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని మిగిలిన చోట్ల కూడా దాడులు చేయాలని ఉగ్రవాదులు వ్యూహారచన రచించాయని ఐబీ అధికారులు సమాచారం ఇచ్చారు. అంతర్జాతీయ సమాజంలో భారత్‌ను తక్కువ చేసే ప్రయత్నాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో పలు పోస్టులు సిద్ధం చేశారని వెల్లడించారు.

**1500 సీసీ కెమెరాలు**

ఐబీ హెచ్చరికలతో అయోధ్యలో 1500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయోధ్యలో యెల్లో జోన్‌లో ఫేస్ రిగక్నిషన్ టెక్నాలజీతో కూడిన 10,715 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు అమర్చారు. వీటిని ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌తో అనుసంధానించారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తారు. వైమానిక దాడుల నుంచి రక్షణ కోసం యాంటీ డ్రోన్ సిస్టమ్ ఉపయోగిస్తున్నారు. దీనిని ఉత్తరప్రదేశ్ ప్రత్యేక భద్రతా దళం (ఎస్ఎస్ఎఫ్) పర్యవేక్షిస్తుంది.

# వైసీపీలో చేరిన తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, ఆయన సతీమణి సుధారాణి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1994, 1999 లో రెండు సార్లు తిరువూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యేగా స్వామిదాస్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరిన ఆయన మాట్లాడుతూ చంద్రబాబులో మానవత్వం మచ్చుకైనా లేదని, ఎవరితోనూ మానవీయతతో వ్యవహరించరని తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ అన్నారు. అవసరం లేకపోతే చంద్రబాబు ఎవర్నీ పట్టించుకోరని, ఆయన ఎవరితోనూ మానవీయతతో వ్యవహరించరు. దాదాపుగా 30 ఏళ్లుగా టీడీపీలో పని చేసినా కనీసం ఇంట్లోకి కూడా రానివ్వలేదు. భార్యాభర్తలం పది రోజులపాటు చంద్రబాబు ఇంటి ముందు ఎదురుచూసినా ఫలితం లేదు. టీడీపీ నేతలే మాకు వెన్నుపోటు పొడిచారు.

# దేశానికే ఆదర్శం జగనన్న తోడు



● ప్రతీ అడుగులోనూ పారదర్శకంగా పాలన ● రాష్ట్రంలో 3.95 లక్షల మంది చిరు వ్యాపారులకు రూ.417.94 కోట్ల వడ్డీలేని రుణాలు ● వరుసగా 8వ విడత జగనన్న తోడు చిరువ్యాపారుల ఉపాధికి ఊతం ● 5.81 లక్షల మంది లబ్ధిదారులకురూ.431.58 కోట్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సీఎం వైఎస్ జగన్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఎనిమిదో విడతలో జగనన్న తోడు పథకం కింద నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి విడుదల చేశారు. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుఐత్వమే భరిస్తూ 3,95,000 మందికి ఒక్కొక్కరికి రూ. 10 వేలు, అంతకుపైన కలిపి రూ. 417.94 కోట్ల వడ్డీ లేని కొత్త రుణాలు సీఎం జగన్ ప్రభుత్వం అందిస్తోంది. మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుఐల్లో ఈ విడతలో వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద 5.81 లక్షల మంది లబ్ధిదారుఐలకు రూ.13.64 కోట్లు చెల్లించనున్నారు. ఈ రెండూ కలిపి మొత్తం రూ.431.58 కోట్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ మన ప్రభుత్వం మానవత్వానికి మారుపేరుగా నిలబడింది. రాష్ట్రంలో 3.95 లక్షల మంది చిరు వ్యాపారులకు రూ.417.94 కోట్ల వడ్డీలేని రుణాలు. నాలుగున్నరేళ్లలో గొప్ప అడుగులు పడ్డాయి. ఈ పథకం ద్వారా చిరు వ్యాపారులు నాలుగు సార్లు లబ్ధి పొందారు. చిరు వ్యాపారులకు ఈ పథకంతో ఎంతో మేలు జరిగింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే వారిలో దాదాపు 87 శాతం మహిళలే ఉన్నారు. ఇది మరో మహిళా సాధికారతకు నిదర్శనం. జగనన్న తోడు ద్వారా 79.174 శాతం వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లబ్ధి జరిగింది. సామాజిక సాధికారతకు ఇది నిదర్శనం. దేశంలోనే జగనన్న తోడు పథకం ఆదర్శంగా నిలిచింది. మిగతా రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్‌గా నిలిచింది. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇది సాధ్యమైంది. ప్రతీ అడుగులోనూ పారదర్శకంగా పాలన. చేయి పట్టుకుని నడిపిస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు. ఇంకా మంచి చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.

**ఇదీ జగనన్న తోడు పథకం :** సీఎం వైఎస్ జగన్ నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృాఎత్తుల వారు వారి కాళ్ల మీద వారు నిలదొక్కుఐకొనేలా జగనన్న తోడు పథకం కింద ఆర్థిక చేయూతనిస్తున్నారు. ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తున్నారు. రుణాలను సకాలంలో చెల్లించినవారికి ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నారు. ఇలా ఇప్పటికి ఏడు విడతలు రుణాలు, వడ్డీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. 8వ విడతగా గురువారం అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు. అదే విధంగా ఈ విడతలో అందించే వడ్డీతో కలిపి ఇప్పటివరకు 15.87 లక్షల లబ్ధిదారులకు తిరిగి చెల్లించిన వడ్డీ రూ.88.33 కోట్లు. సకాలంలో రుణాలు చెల్లించిన చిరు వ్యాపారులు బ్యాంకులకు చెల్లించిన వడ్డీని ఆరు నెలలకోసారి సీఎం జగన్ ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తోంది.

**వీరందరికీ జగనన్న తోడు :** 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడఐల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాఐపులు ఏర్పాటు చేసుకున్నవారు, తోపుడు బండ్లపై వస్తువులు, కూరగాఐయఐలు, పండ్లు, ఆహార పదార్థాలు అఐమ్ముఐకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వఐహించేవారు, సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునేవారు, గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు, చేనేత, సంప్రఐదాయ చేతివృాఎత్తుల కళాకారులకు ఈ పథకం అందిస్తున్నారు.

**దేశానికే ఆదర్శంగా ఏపీ :** చిరు వ్యాపారులను ఆదుకోవడంలో రాష్ట్రం దేశాఐనికే ఆదర్శంగా నిలుస్తోంది. జగనన్న తోడు ద్వాఐరా పూర్తి వడ్డీ రాయితీ (7.32% నుండి 15.85% వరకు) కల్పిస్తోంది జగనన్న ప్రభుత్వం. దేశవ్యాఐప్తంగా పీఎం స్వనిధి ద్వారా 58,65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తే, ఏపీలో సీఎం వైఎస్ జగన్ ఏకంగా 16,73,576 మందికి జగనన్న తోడు ద్వారా వడ్డీ లేని రుణాలు అందించారు.

**8వ విడత జగనన్న తోడు :** దేవుని దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమం జరుపుకుంటున్నాం. లక్షల మంది చిరువ్యాపారులకు మేలు చేసే మంచి కార్యక్రమమిది. ఇవాళ 8వవిడత జగనన్న తోడు కార్యక్రమం జరుపుకుంటున్నాం. చిరువ్యాపారుల బ్రతుకులు ఎలా ఉంటాయన్నది మన కళ్లముందే కనిపిస్తున్నా ఎప్పుడూ వీళ్ల బ్రతుకులు ఎలా మార్చాలి? ఎందుకు వీళ్ల బ్రతుకులు ఇలా ఉన్నాయి? వీళ్లకు డబ్బులు ఎలా పుట్టాలి?, వ్యాపారాలు చేసుకోవాలంటే వీళ్లు పడుతున్న కష్టాలు ఏంటి?, వాటిని ఎలా కడతేర్చాలని బహుశా ఎప్పుడూ, ఎవరూ ఇంతలా మనసుపెట్టి, ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోలేదు. నా కళ్లెదుట పాదయాత్రలో ప్రతి జిల్లాలో ఇది కనిపించేది. వ్యాపారం చేసుకోవడానికి కూరగాయలు, పనిముట్లు, ముడిసరుకు తెచ్చుకోవాలంటే.. కనీసం వేయి రూపాయలు వర్కింగ్ క్యాపిటల్ కావాలంటే, రూ.1000 అప్పు ఇస్తే రూ.100 అప్పటికప్పుడే మినహాయించుకుంటారు. రూ.10 వడ్డికి వేయి రూపాయలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి.

**మన ప్రభుత్వం మానవత్వానికి చిరునామా :** కానీ మన ప్రభుత్వం మానవత్వానికి చిరునామాగా నిలబడింది. ఇది గర్వంగా చెప్పుకునే అంశం. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పరిస్థితి గురించి బ్యాంకర్లతో మాట్లాడాం. బ్యాంకర్లను కూడా ఈ కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ చేయడంతో పాటు వారిని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని... రూ.10వేలు వారికి ఎలాంటి హామీ లేకుండా అప్పు ఇచ్చేలా ఏర్పాటు చేసాం. వారు సకాలంలో కట్టేట్టు మోటివేట్ చేయడంతో పాటు అలా చేస్తే మొత్తం వడ్డీ భారం ప్రభుత్వమే భరిస్తుందని ఒక భరోసా కల్పించాం. ఇవన్నీ చేస్తూ ఇవాళ 8వ దఫా కింది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇవాళ జగనన్న తోడు 8వ విడతలో మరో 86,084 మంది చిరువ్యాపారులకు రూ.86 కోట్లు వడ్డీ లేని రుణాలుగా అందిస్తున్నాం. వీరితో పాటు గతంలో ఈ స్కీమ్ ద్వారా రుణాలు పొందిన 3.09 లక్షల మంది చిరువ్యాపారులకు రూ.332 కోట్ల రుణాలను రెన్యువల్ కూడా చేస్తున్నాం.



# ఏపీ సీఎం జగన్‌కు షాక్



అమరావతి... ఏపీలో వచ్చే ఎన్నికల కోసం ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకునే ప్రక్రియను కూడా ఎన్నికల సంఘం ప్రారంభించింది. సీఈవో ఆదేశాలతో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు ఇప్పటికే డీఈవోలు సేకరిస్తున్నారు. ఎన్నికల విధులకు సచివాలయ సిబ్బంది సరిపోరని నిన్న సీఈసీ భేటీలో ప్రస్తావన వచ్చింది. దంతో సీఈసీ సూచనలతో జిల్లాల ఎన్నికల అధికారులకు సీఈవో ఆదేశాలు ఇచ్చారు. రేపు ఉదయం 11 లోగా టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలివ్వాలని డీఈవోలకు ఆదేశించారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా టీచర్లను ఈసీ నియమించనుంది. టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవద్దని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. వారిలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రహించిన ప్రభుత్వం ఎన్నికల్లో వారు పని చేస్తే తమకు నష్టం ఉంటుందనే భావనతో వారిని దూరంగా ఉంచిందని ఆరోపణలు వచ్చాయి. ఏపీ ఉచిత, నిర్బంధ విద్య (విద్యా హక్కు చట్టం) నియమాలు-2010కి సవరణ చేసి.. వారికి బోధనేతర పనులను అప్పగించవద్దని, విద్యకు సంబంధించిన కార్యకలాపాలకే పరిమితం చేయాలని నిబంధనలు మార్చింది. కేంద్రం తీసుకొచ్చిన విద్యా హక్కు చట్టం-2009లోని సెక్షన్ 27 ప్రకారం జనాభా గణన, విపత్తు సహాయ విధులు, స్థానిక సంస్థలు, రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన విధులు మినహా విద్యేతర పనులకు వారిని వినియోగించకూడదు. అయితే సెక్షన్-27లోని నిబంధనలకు అనుగుణంగా బోధనేతర పనులు అప్పగించకూడదనే అంశాన్ని బలోపేతం చేసేందుకు సవరణలు తీసుకొచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. టీచర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టి.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని వినియోగించేందుకు ఈ సవరణ తీసుకొచ్చారనే విమర్శలు వెల్లువెత్తాయి.



# సంక్రాంతికి సిద్ధమైన గంగిరెద్దులు.. గాలి పటాలు



**భారతీయ జీవన విధానంలో పశు సంపదకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. ఆవును గోమాతగా భావిస్తే, ఎద్దు.. నందీశ్వరుడిగా (శివుడి వాహనంగా) పూజలు అందుకొంటున్నది. ఆ పాడి పశువులే ప్రధాన పాత్రధారులయ్యే జానపద కళారూపం 'గంగిరెద్దులాట'.. మన సంస్కృతిలోనూ భాగమైంది. పూర్వకాలం నుంచీ మనుగడలో ఉన్న ఈ కళ.. పల్లెవాసులతోపాటు పట్టణవాసులనూ అలరిస్తున్నది. గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దులాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి. గంగిరెద్దుల వాళ్లు ఎద్దులతో చేయించే విన్యాసాలు అబ్బురపరుస్తాయి. అలాగే దాలి పటాలు సంక్రాంతి నాడు ఎగరేయటం సంప్రదాయంగా మారింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

గంగిరెద్దులవాళ్లు ముందుగా వయసులో ఉన్న కోడె గిత్తల్ని ఎన్నుకొని, మచ్చిక చేసుకుంటారు. సర్కస్ జంతువులకు తర్ఫీదు ఇచ్చినట్లు వాటికి నృత్య విన్యాసాలు నేర్పిస్తారు. డోలూ, సన్నాయిలాంటి వాద్యాలకు అనుగుణంగా అడుగులు కదిపేలా, తమ మాటలకు తగినట్లు తల ఊపూలా పాఠాలు నేర్పిస్తారు. ముందరి కాలెత్తి సలాం చేసేలా, ఒక కాలు గాల్లో ఉంచి మూడు కాళ్ల మీద నిలబడేలా తర్ఫీదునిస్తారు. సాధారణ కోడెలను ప్రత్యేక శ్రద్ధతో నాట్య విన్యాసాలు చేసే గంగిరెద్దులుగా తీర్చిదిద్దుతారు. ఆ తర్వాత ఆటకు తీసుకువస్తారు. కొందరు పెద్దల జ్ఞాపకార్థం లేగ దూడలను గంగిరెద్దులవాళ్లకు దానం చేస్తారు. వాటికి శిక్షణ ఇచ్చి ఆటలాడిస్తారు.

## పురాణాల ప్రకారం

గజాసురుడునే రాక్షసుడు ఆ శివుని ప్రసన్నం చేసుకోవడం కోసం ఎంతో కఠినమైన తపస్సు చేశారు ఇలా అతని తపస్సుకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకొమ్మని అడుగగా అందుకు ఆ రాక్షసుడు శివుడు తన గర్భంలో ఉండాలని కోరుకోవడంతో అతని కోరిక మేరకు పరమేశ్వరుడు గజాసురుని గర్భంలో ప్రవేశించాడు. ఈ క్రమంలోనే పార్వతీదేవి తన పతి కనిపించకపోవడంతో శ్రీహరి దగ్గరకు వెళ్ళి విషయం చెప్పగానే శ్రీహరి వెంటనే గంగిరెద్దు మారువేషంలో సకల దేవతలతో కలిసి ఎన్నో వాయిద్యాలతో గజాసురుడు ముందుకు వెళ్లి కోలాహలం చేస్తూ నాట్యం ఆడారు.

ఇలా తమ నాట్యానికి మంత్రముగ్ధుడైనా గజాసురుడు ఏం వరం కావాలో కోరుకోమని ప్రశ్నించగా వెంటనే గంగిరెద్దు వేషంలో ఉన్న విష్ణుమూర్తిశివుడి వాహనమైన నంది తన స్వామి దూరం అయ్యాడని చింతిస్తున్నాడు. వెంటనే తన స్వామిని తన చెంతకు పంపించు అని అడుగుతాడు. ఇలా అడగడంతో వెంటనే తేరుకున్న గజాసురుడు వచ్చింది విష్ణుమూర్తి అని గ్రహించి తనకు మృత్యువు తప్పదని భావించాడు. విష్ణువు ఆజ్ఞ మేరకు నందీశ్వరుడు గజాసురుని గర్భాన్ని చీల్చడంతో శివుడు బయటకు వస్తాడు . ఇచ్చిన మాట తప్పని గజాసురుని శిరస్సును లోకంలో ప్రతి ఒక్కరూ పూజించాలని, తన చర్మాన్ని తాను ధరించి లోకం మొత్తం తిరుగుతూ పూజలందు కోవాలని సూచించారు. ఇలా పరమేశ్వరుడి మోక్షం పొందిన గజాసురుడు ధనుర్మాసంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ అందరిచేత పూజలందుకుంటున్నారు. ఇలా సంక్రాంతి పండుగకు ముందు గంగిరెద్దులు ప్రతి ఒక్క ఇంటి ముందు సందడి చేస్తూ ఉండేవి.

## ఆకట్టుకొనే అలంకరణ

గంగిరెద్దుల అలంకరణ ఆకట్టుకునేలా ఉంటుంది. ఉన్నంతలో అందంగా తీర్చిదిద్దుతారు. బట్టలను బొంతలుగా కుట్టి, వాటికి అద్దాలు పొదుగుతారు. మరింత ఆకర్షణ కోసం చెమ్కీ దండలు జతచేసి, మూపురం నుంచి తోక వరకూ కప్పుతారు. ముఖం దగ్గర రంగుల తోలు కుచ్చు, మూతికి తోలుతో కుట్టిన శిఖమారు కడుతారు. కాళ్లకు గజ్జెలు,



మెడలో గంటలు కట్టి బసవన్నను అలంకరిస్తారు. వాటిని ఆడించే కళాకారులూ ప్రత్యేకంగా ముస్తాబవుతారు. నెత్తికి రంగుల తలగుడ్డ, మూతిమీద కోరమీసాలు, చెవులకు కమ్మల జోడు, పాత కోటు, చేతికి వెండి మురుగులు, పంచె ధరించి ఆకర్షణీయంగా కనిపిస్తా రు. సన్నాయి బూర, డోలు, చేతిలో చిన్న కంచు గంట పట్టుకొని ప్రదర్శన నిర్వహిస్తారు. ఆటతోపాటు గాత్రంతోనూ వినోదాన్ని పంచుతారు. సన్యాసమ్మ, రాములోరు, గంగరాజు, ఈశ్వరమ్మ, వీరగున్నమ్మ పాటల్లాంటివి పాడతారు.

## ఆడిస్తూ.. ఆశీర్వదిస్తూ..

సంక్రాంతి పర్వదినాల్లో ఇంటింటికీ తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తారు. తమ ఇంటికొచ్చిన గంగిరెద్దును సాక్షాత్తు నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటివాళ్లు హారతి పట్టి పూజిస్తారు.'డూ డూ బసవన్న.. రా రా బసవన్నా..' అనగానే ఎద్దులు ముందుకు వస్తాయి. 'అమ్మవారికి దండంబెట్టూ.. అయ్యగారికి దండంబెట్టు' అనగానే, ముందరి కాలెత్తి సలాం చేస్తాయి. 'అయ్యగారికి శుభం కలుగుతుందా! తలపెట్టబోయే కార్యం సఫలమవుతుందా!'అనగానే గంగిరెద్దులు తలాడించడాన్ని శుభ సూచకంగా, నందీశ్వరుడి దీవెనగా భావిస్తారు. గంగిరెద్దువాళ్లు కూడా ఎద్దు ముందుకాళ్లను ఛాతీమీద పెట్టుకొని ఆడిస్తారు. ఇంటిల్లిపాదినీ తమదైన శైలిలో పొగుడుతూ, ఆశీర్వచనాలు ఇస్తారు.



# అనగనగా ఓ పతంగి.. చార్ సౌ సాల్ కీ కహానీ!





సంక్రాంతి అంటే ఫెస్టివల్ ఆఫ్ కైట్స్. పలు రాష్ట్రాల ప్రజలు సంక్రాంతికి పతంగులు ఎగరేసిన ఎక్కువగా తయారయ్యేది హైదరాబాద్ లోనే. ఇక్కడి ధూల్ పేటలో తయారయ్యే పతంగులకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది.

## చార్ సౌ సాల్ కా షహర్ లో

నాలుగు శతాబ్దాల నుండి ఇక్కడ పతంగులు ఎగరేసే కల్చర్ ఉన్నట్లు చరిత్రకారులు చెబుతారు. కుతుబ్ షాహీల పాలనలో ప్రతి సంవత్సరం హేమంత ఋతువులో పంతగుల పండగ జరిగేదని, ఇబ్రహీం కులీకుతుబ్ షా పంతగుల పండుగను గోల్కొండ కోటలో అధికారికంగా జరిపినట్లు హిస్టారియన్స్ చెపుతున్నారు. మెదట్లో పంతగులను కాగితాలతో చేసి, దాన్ని ఎగరేయడానికి దారానికి పలు మూలికలు రాసి మంజాను తయారుచేసి పోటీలు నిర్వహించేవారని తెలుస్తోంది. కుతుబ్ షాహీల తర్వాత అసఫ్ జాహీల కాలంలో పాతనగరపు మైదానాల్లో కైట్స్ ఫెస్టివెల్స్ జరిపేవారట. నిజాంల చివరి దశలో పంతంగుల పోటీలు నిర్వహించి ఎక్కువ కైట్స్ పడగొట్టిన వారికి బహుమతులు ఇచ్చేవారట. అయితే ఈ మధ్య పతంగుల హవా కొంత తగ్గుతూ వస్తోంది. స్మార్ట్ ఫోన్ల ప్రభావంతో పిల్లల్లో ఆసక్తి తగ్గుతోంది. గతంలో సంక్రాతి సమయంలో నాలుగు నెలల గిరాకీ ఉండేదని ఇప్పుడు పండగ ముందు నాలుగు రోజులు మాత్రమే ఉంటుందని దింతో పతంగులు చేస్తూ జీవితం గడిపేవారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని తయారీదారులు చెబుతున్నారు. రోజుకి ఐదువందల పతంగులని తయారుచేయవచ్చని కానీ ఇప్పుడు ముడిసరుకుల ధరలు పెరిగాయని, తయారుచేసిన పంతగులు కూడా అమ్ముడుపోవడం లేదని పతంగులు తయారుచేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కరోనా వల్ల పోలీసులు పతంగులు అమ్మనివ్వడం లేదని, ముడి సరుకులు తెచ్చుకోవడానికి బయటకొస్తే గంజాయి కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ధూల్ పేట పంతగుల తయారీదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనా మాంజా వచ్చాక పాతనగరంలో మాంజా దారం తయారుచేసే వారికి ఇబ్బందులు మొదలయ్యాయని మాంజా తయారీదారులు చెబుతున్నారు. చైనా మాంజా వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం వాటిని నిషేదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తక్కువ ధరలో వస్తోందని చైనా మాంజా వాడొద్దని దశాబ్దాలుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవించే ప్రజలను ఆదుకోవాలని తయారీదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జనవరి 13 నుంచి తెలంగాణలో..

తెలంగాణలో జనవరి 13 నుంచి మూడు రోజుల పాటు ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ జరగనుంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా నిలువనుంది. సంక్రాంతి ఉన్నందున స్వీట్ ఫెస్టివల్‌ను కూడా దీనితో పాటే నిర్వహించనున్నారు. మూడేళ్ల విరామం తర్వాత ఈ వేడుకను మళ్లీ నిర్వహిస్తున్నారు. బేగంపేట హరిత ప్లాజాలో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ పోస్టర్‌ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జనవరి 2నే ఆవిష్కరించారు. ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. 16 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ గాలిపటాల ఆటగాళ్లు, 60 మంది జాతీయ పతంగుల క్లబ్ సభ్యులు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. ఇక స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్వీట్లను స్టాల్స్‌లో అందుబాటులో ఉంచుతారు. వేదిక వద్ద హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేస్తారు. పతంగుల పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.







## నయా ఫినిషర్ దొరికేశాడు.. కానీ ఆ గేమ్ ఛేంజర్ కూడా ఉండాలి : సురేశ్ రైనా

వన్డే వరల్డ్ కప్పు త్రుటిలో చేజార్చుకున్న భారత్ టీ20 ప్రపంచకప్పు సాధించాలని కసిగా ప్రణాళికలు రచిస్తోంది. వరల్డ్ కప్పు మరో అయిదు నెలల సమయం ఉన్నా జట్టు కూర్పుపై ఇప్పటినుంచే చర్చలు మొదలయ్యాయి. దానికి ప్రధాన కారణం 14 నెలల తర్వాత తిరిగి టీ20 జట్టులోకి విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ చేరడం. ఈ అంశంపై టీమిండియా మాజీలే కాకుండా ఇతర దేశ మాజీ క్రికెటర్లు కూడా విశ్లేషిస్తున్నారు.సీనియర్లు రోహిత్, కోహ్లి జట్టులోకి వస్తే టీమిండియా మరింత పటిష్టంగా ఉంటుందని దిగ్గజ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డారు. మరోవైపు మాజీ క్రికెటర్ దాస్ గుప్తా సీనియర్లు తిరిగి జట్టులోకి రావడంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే సెలక్టర్లు సరైనా నిర్ణయమే తీసుకున్నారని సురేశ్ రైనా పేర్కొన్నాడు. ప్రపంచకప్ వంటి మెగాటోర్నీలో సీనియర్లు ఉండటమే జట్టుకు మంచిదని తెలిపాడు. అంతేగాక వరల్డ్ కప్పు ఆతిథ్యం ఇచ్చే వెస్టిండీస్,అమెరికాలో క్లిష్టమైన పిచ్లు ఉంటాయని, అక్కడ కోహ్లి, రోహిత్ అనుభవం జట్టుకు ఉపయోగపడుతుందని రైనా అన్నాడు. "ప్రపంచకప్ నిర్వహించే వేదికల్లో కాస్త క్లిష్టమైన పిచ్లు ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో భారత్కు రోహిత్, కోహ్లి అనుభవం అవసరం. టీ20 క్రికెట్లో కోహ్లి దాదావు 12వేల పరుగులు చేశాడు. కాబట్టి జట్టులో వారు ఉంటే టీమిండియా బ్యాటింగ్ మరింత పటిష్టంగా మారుతుంది. అంతేగాక టీ20 ప్రపంచకప్పు గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి""ఇటీవల జరిగిన వన్డే వరల్డ్ కప్లో వారిద్దరు గొప్పగా రాణించారు. డ్రెస్సింగ్ రూమ్లో రోహిత్ మంచి వాతావరణాన్ని నెలకొల్పాడు. అయితే కోహ్లి మూడో స్థానంలో బరిలోకి దిగాలి. అమెరికా, కరేబియన్ వికెట్లపై అతడు జట్టుకు వెన్నెముకగా నిలుస్తాడు. జట్టులో నిర్భయంగా ఆడే జైశ్వాల్, రింకూ సింగ్, శుభ్మన్ గిల్ వంటి యువ ప్లేయర్లు ఉన్నప్పటికీ రోహిత్, కోహ్లితోనే జట్టు మరింత పటిష్టంగా మారుతుంది. అంతేగాక ప్రపంచకప్లో ఛేజింగ్ తీవ్ర ఒత్తిడితో ఉంటుంది.

# పొరపాటున కూడా కోహ్లిని గెలకొద్దు



## తర్వాత జరిగేది యుద్ధమే!

అఫ్గానిస్థాన్తో టీ20 సిరీస్ అనంతరం స్వదేశంలో ఇంగ్లాండ్తో భారత్ టెస్టు సిరీస్ ఆడనుంది. జనవరి 25 నుంచి మార్చి 11 వరకు ఇంగ్లిష్ జట్టుతో టీమిండియా అయిదు టెస్టుల సిరీస్ తలపడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ టేబుల్లో టాప్-2లో స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే ఇరు జట్లకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. మరోవైపు సొంతగడ్డపై భారత్ను ఓడించడం ఏ జట్టుకైనా కష్టతరమే. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ఆ జట్టు మాజీలు కీలక సూచనలు చేస్తున్నారు.

అయితే టీమిండియా ప్లేయర్ విరాట్ కోహ్లితో ఎట్టిపరిస్థితుల్లో మాటల యుద్ధం చేయొద్దని ఇంగ్లాండ్ ప్లేయర్లకు ఆ జట్టు మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ సూచించాడు. పొరపాటున అతడిని కవ్వించినా తమ జట్టుకే నష్టం వాటిల్లుతుందని హెచ్చరించాడు. " విరాట్ కోహ్లితో ఏమీ మాట్లాడొద్దని గతంలో మాకు స్పష్టంగా చెప్పారు. ఎందుకంటే కోహ్లి ఆ తర్వాత మైదానంలో ఓ యుద్ధమే చేస్తాడు. పైగా దాన్ని అతడు ఆనందిస్తాడు"

"గతంలో స్టీవెన్ ఫిన్ బౌలింగ్లో కోహ్లి అద్భుతమైన షాట్లతో బౌండరీలు సాధించాడు. తర్వాత కోహ్లిని స్టీవెన్ కవ్వించేలా యత్నించాడు. దీంతో కోహ్లి పులిలా గర్జించాడు. మైదానం నలుమూలలా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. స్టీవెన్ రెట్టింపుగా నష్టపోయాడు. అయితే అప్పటివరకు విరాట్ వైట్ బాల్ క్రికెట్లోనే తన పరాక్రమం చూపించాడు. టెస్టుల్లో అతడి సత్తానూ ఎవరూ ఊహించలేదు" అని గ్రేమ్ స్వాన్ అన్నాడు.

టీమిండియా సీనియర్ బ్యాటర్ చెతేశ్వర్ పుజారాను గ్రేమ్ స్వాన్ను కొనియాడాడు. ఫుట్వర్క్ గొప్పగా ఉండే పుజారాకు బౌలింగ్ చేయడం తనకి ఇష్టంలేదని, అంతంటి నైపుణ్య ఆటగాడు పుజారా అని పేర్కొన్నాడు. భారత్ పిచ్ల గురించి తనకి దిగ్గజ క్రికెటర్ షేన్ వార్న్ కొన్ని సలహాలు ఇచ్చాడని స్వాన్ చెప్పాడు. "తొలి ఇన్నింగ్స్లో పిచ్ స్పిన్కు ఆశించినంత సహకరించిందని, కాబట్టి బంతిని వీలైనంత తిప్పడానికి ప్రయత్నించాలని వార్న్ చెప్పాడు. అయితే రెండో ఇన్నింగ్స్లో పిచ్ గొప్పగా సహకరిస్తుందని భావించి బంతులు సంధించండి. విజయవంతం అవుతారు" అని అన్నాడు.

కాగా, జనవరి 25న ఉప్పల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ తొలి టెస్టు ప్రారంభం కానుంది. రెండో టెస్టు ఫిబ్రవరి 2 నుంచి విశాఖపట్నంలో జరుగుతుంది. చివరి మూడు టెస్టులు రాజ్కోట్, రాంచీ, ధర్మశాల వేదికగా జరగనున్నాయి.

### అఫ్గనిస్థాన్ మ్యాచ్‌లో
## రోహిత్ చేయాల్సింది ఇదే..



భారత్ మరో ఆసక్తికర సమరానికి సిద్ధమైంది. దక్షిణాఫ్రికా పర్యటనను ఘనంగా ముగించిన టీమిండియా స్వదేశంలో అఫ్గానిస్థాన్తో టీ20 సిరీస్లో తలపడనుంది. మొహాలి వేదికగా ఇవాళ తొలి మ్యాచ్ జరగనుంది. 427 రోజుల తర్వాత పొట్టి ఫార్మాట్లో రోహిత్ తిరిగి టీమిండియా బాధ్యతలు అందుకోనున్నాడు. ప్రపంచకప్కు రోడ్ మ్యాప్గా భావిస్తున్న ఈ సిరీస్ను క్లీన్ స్వీప్ చేయడమే భారత్ లక్ష్యం. మరోవైపు రషీద్ ఖాన్ లేనప్పటికీ రోహిత్సేనకు గట్టి పోటీ ఇవ్వాలని అఫ్గానిస్థాన్ బరిలోకి దిగుతుంది.

దాదావు 14 నెలల తర్వాత రోహిత్, విరాట్ కోహ్లి టీ20 ఫార్మాట్కు సెలక్ట్ అయ్యారు. కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో పొట్టి ఫార్మాట్కు దూరమయ్యారు. అయితే ఇవాళ మ్యాచ్తో వీరిద్దరి రీఎంట్రీ ఇస్తారనుకుంటే కోహ్లి వ్యక్తిగత కారణాలతో దూరమయ్యాడు. చివరి రెండు టీ20లకు అందుబాటులో ఉంటాడు. ఈ నేపథ్యంలో రోహిత్తో పాటు యశస్వీ జైశ్వాల్ ఓపెనర్లుగా, వన్డౌన్లో శుభ్మన్ గిల్ వచ్చే అవకాశం ఉంది. సూర్యకుమార్ గాయంతో దూరమవ్వడంతో తిలక్ వర్మకు నాలుగో స్థానంలో ఆడే ఛాన్స్ ఉంది. అయిదో స్థానం కోసం సంజు శాంసన్, జితేశ్ శర్మ మధ్య తీవ్ర పోటీ ఉంది. కానీ జట్టు యాజమాన్యం జితేశ్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఇక 6, 7 స్థానాల్లో రింకూ సింగ్, అక్షర్ పటేల్ రానున్నారు. పేసర్లు ముకేశ్ కుమార్, అవేశ్ ఖాన్, అర్షదీప్ సింగ్తో పాటు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ జట్టులో ఉండే అవకాశాలు ఉన్నాయి.

**టాస్ కీలకమా? :** అయితే ఈ మ్యాచ్లో టాస్ కీలకం కానుంది. గణాంకాల ప్రకారం టాస్ గెలిస్తే రోహిత్ శర్మ తొలుత ఫీల్డింగ్ ఎంచుకోవడం ఉత్తమం. గత రెండేళ్లలో మొహాలి వేదికగా 40 టీ20లు మ్యాచ్లు జరగగా.. ఛేజింగ్ చేసిన జట్టు 26 సార్లు విజయం సాధించింది. మరోవైపు టీమిండియా వరుసగా గత 11 మ్యాచ్లో టాస్ ఓడిపోవడం గమనార్హం. ఈ మ్యాచ్లో రోహిత్ టాస్ గెలిచి ఆ బ్యాడ్ లక్కు బ్రేక్ చెప్పాల్సి ఉంది.

**పిచ్ ఎలా ఉంది? :** మొహాలి పిచ్ బ్యాటింగ్కు అనుకూలంగా ఉంటుంది. భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశముంది. ఆరంభంలో పేసర్లకు కాస్త అనుకూలిస్తుంది. వర్షం పడే అవకాశం లేదు. కానీ రెండో ఇన్నింగ్స్లో మంచు ప్రభావం తీవ్రంగా ఉండొచ్చు. పొగమంచు ఆటకు అంతరాయం కూడా కలిగించవచ్చు. అయితే చలి తీవ్రతే ఆటగాళ్లకు అసలైన సవాలు.

మరోవైపు భారత్-అఫ్గానిస్థాన్కు ఇదే తొలి టీ20 ద్వైపాక్షిక సిరీస్ కావడం విశేషం.ఆసియా, ప్రపంచకప్లో భాగంగా ఇప్పటివరకు ఇరు జట్లు అయిదు సార్లు తలపడ్డాయి. నాలుగింట్లో టీమిండియా విజయం సాధించింది. ఒక మ్యాచ్ రద్దు అయింది.

**తుది జట్టు అంచనా:** భారత్: రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, శుభ్మన్ గిల్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, రింకూ సింగ్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్ష్దీప్ సింగ్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్.

**అఫ్గానిస్థాన్:** ఇబ్రహీం జద్రాన్, ఒమర్జాయ్, గుర్బాజ్, కరీం జనాత్, నజీబుల్లా జద్రాన్, నబి, నూర్ అహ్మద్, నవీనుల్ హక్, ఫారూఖీ, ముజీబ్, హజ్రతుల్లా.

## స్టీవ్ స్మిత్‌కు సలాం కొట్టిన జకోవిచ్



ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్కు టెన్నిస్ దిగ్గజం, సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ సలాం కొట్టాడు. ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ టెన్నిస్ స్కిల్స్ చూసి జకోవిచ్ షాక్ అయ్యాడు. అతనితో సరదాగా టెన్నిస్ ఆడిన జకోవిచ్.. స్మిత్ టెన్నిస్ నైపుణ్యానికి ఫిదా అయ్యాడు. సూపర్ ఫుట్వర్క్తో స్టీవ్ స్మిత్ పాయింట్ సాధించడంతో అవాక్కైన జకోవిచ్.. కోర్టులోనే అతనికి స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చాడు.ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. జనవరి 14 నుంచి ఆస్ట్రేలియా ఓపెన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ఇద్దరూ సూపర్ స్టార్లు గురువారం ఓ ఛారిటీ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్లో జకోవిచ్ పవర్ఫుల్ సర్వ్ను సమర్థవంతంగా ఎదుర్కొన్న స్మిత్.. సూపర్ ఫుట్వర్క్తో బంతిని నెట్కు ధాటించాడు. స్మిత్ కొట్టిన షాట్కు జకోవిచ్ వద్ద సమాధానం లేకుండా పోయింది. వెంటనే స్మిత్కు జకోవిచ్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చాడు. అనంతరం టెన్నిస్ కోర్టులోనే జకోవిచ్ బ్యాటింగ్ చేశాడు. కానీ స్మిత్లా ఆకట్టుకోలేకపోయాడు. కనీసం బంతిని బ్యాట్తో టచ్ కూడా చేయలేకపోయాడు. బ్యాట్తో తనకు ఆడటం రాలేదని టెన్నిస్ రాకెట్తో క్రికెట్ ఆడాడు.ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. వీడియో ఆఫ్ ది డే అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఆస్ట్రేలియా ఓపెన్ ఆడనున్న నొవాక్ జకోవిచ్.. ప్రీ క్వార్టర్లో తొలి మ్యాచ్ ఆడనున్నాడు. 25వ గ్రాండ్స్లామ్ టైటిల్పై కన్నేసిన జకోవిచ్.. క్వార్టర్ ఫైనల్లో స్టెఫనోస్ సిట్సిపాస్తో తలపడే అవకాశం ఉంది.గతేడాది నాలుగు గ్రాండ్ స్లామ్ టైటిళ్లలో మూడు గెలిచిన జకోవిచ్.. వింబుల్డన్ టోర్నీలో మాత్రమే విజేతగా నిలవలేకపోయాడు. ఈ ఏడాది అన్ని టోర్నీల్లో విజేతగా నిలవడంతో పాటు పారిస్ ఒలింపిక్స్లో బంగారు పతకం సాధించి గోల్డెన్ స్లామ్ గెలిచి ఆటగాడిగా నిలవాలనుకుంటున్నాడు. మరోవైపు స్టీవ్ స్మిత్ వెస్టిండీస్తో జరగనున్న వన్డే సిరీస్లో ఆస్ట్రేలియా జట్టుకు సారథ్యం వహించనున్నాడు. ప్యాట్ కమిన్స్కు రెస్ట్ ఇవ్వడంతో అతనికి కెప్టెన్సీ అవకాశం దక్కింది.

## కేఎల్ రాహుల్‌కు మరో షాక్.. కీపింగ్ బాధ్యతల నుంచి ఔట్..



ఇవాళ నుంచి ప్రారంభం కానున్న అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్కు టీమిండియా వికెట్కీపర్ కేఎల్ రాహుల్ ఎంపిక అవ్వని విషయం తెలిసిందే. రాహుల్కు విశ్రాంతి ఇచ్చారా? విస్మరించారా? అనే విషయంపై ఇప్పటికీ క్లారిటీ రాలేదు. బుధవారం నిర్వహించిన ప్రెస్మీట్లో రాహుల్ ద్రవిడ్... ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ గురించి స్పందించాడు. కానీ రాహుల్ గురించి ద్రవిడ్ ఏ విషయం చెప్పలేదు.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో పాటు కేఎల్ రాహుల్ కూడా టీ20 ప్రపంచకప్లోనే చివరిగా టీ20 మ్యాచ్ ఆడాడు. రోహిత్, కోహ్లి అఫ్గాన్ సిరీస్తో పొట్టి ఫార్మాట్లో పునరాగమనం చేయనున్నారు. కానీ రాహుల్కు నిరాశే మిగిలింది. అతడిని సెలక్టర్లు పక్కన పెట్టారు. అయితే టెస్టుల్లో కేఎల్ రాహుల్ను వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పించాలని బీసీసీఐ నిర్ణయించినట్టు తెలుస్తోంది. అన్ని ఫార్మాట్లలో మిడిలార్డర్ బ్యాటర్గా, వికెట్కీపర్గా జట్టులో ఉండాలనుకుంటున్నానని ఇటీవలే ప్రకటించిన రాహుల్కు ఈ న్యూస్ బిగ్ షాకే. అయితే టీమిండియా మేనేజ్మెంట్ రాహుల్ను స్పెషలిస్ట్ బ్యాటర్గా మాత్రమే పరిగణిస్తున్నట్టు సమాచారం. జనవరి 25 నుంచి ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ టెస్టు సిరీస్లోనూ రాహుల్ను బ్యాటర్గానే ఎంపిక చేయనున్నారు.ఇటీవల రాహుల్ వెన్నెముక శస్త్రచికిత్స చేయించుకున్నాడని, అతడిపై పనిభారం తగ్గించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్తో పాటు రంజీ ట్రోఫీ నుంచి అతడికి విశ్రాంతి ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు భారత్లోని టర్నింగ్ పిచ్లపై స్పెషలిస్ట్ వికెట్ కీపర్ అవసరమని బీసీసీఐ భావిస్తోంది. అందుకే రాహుల్ను కేవలం బ్యాటర్గానే ఇంగ్లాండ్ సిరీస్లో తీసుకోనుంది. అలాగే స్పెషలిస్ట్ వికెట్ కీపర్గా కేఎస్ భరత్ను పరిశీలిస్తోంది. దానికి తగ్గట్టుగానే భరత్ను ఇంగ్లాండ్ లయన్స్తో ఆడే భారత్-ఏ జట్టులో ఎంపిక చేసింది.అయితే దక్షిణాఫ్రికాలో వన్డే, టెస్టు సిరీస్లో రాహుల్ వికెట్కీపర్గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఆఖరి టెస్టులో మార్క్రమ్ క్యాచ్ను చేజార్చడం మినహా వికెట్ల వెనుక ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. అయితే ఇంగ్లాండ్ సిరీస్ అనంతరం ఐపీఎల్, టీ20 ప్రపంచకప్ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ రాహుల్ పనిభారం గురించి వికెట్ కీపింగ్ బాధ్యతలు తప్పించి ఉండొచ్చని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ప్రపంచకప్పు దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంటే అఫ్గానిస్థాన్ సిరీస్కు రాహుల్ను ఎందుకు ఎంపిక చేయలేదనేది అసలు ప్రశ్న.

### అందుకే సంజూ శాంసన్‌తో పాటు
## ఆ ముగ్గురిని పక్కన పెట్టాం



మూడు టీ20ల సిరీస్లో భాగంగా అఫ్గానిస్థాన్తో జరుగుతున్న తొలి టీ20లో టీమిండియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ నిర్ణయం వెనుక ప్రత్యేకమైన కారణం ఏం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. పిచ్ చూడటానికి బాగుందని చెప్పిన రోహిత్.. పెద్దగా మారే అవకాశం లేదన్నాడు.టీమ్ కాంబినేషన్లో భాగంగానే సంజూ శాంసన్, ఆవేశ్ ఖాన్, యశస్వి జైస్వాల్, కుల్దీప్ యాదవ్లను పక్కనపెట్టామని తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఇందుకు కచ్చితమైన కారణం ఏం లేదు. పిచ్ బాగుంది. పెద్దగా మారే అవకాశం లేదు. టీ20 ప్రపంచకప్ 2024 ముందు మేం ఆడుతున్న ఏకైక టీ20 సిరీస్ ఇదే. మెగా టోర్నీ ముందు ఐపీఎల్ మాత్రమే ఆడనున్నాం. ఈ మూడు మ్యాచ్లను మా టీమ్ కాంబినేషన్ ఎంపికకు వాడుకుంటాం. కాంబినేషన్ గురించి ఇప్పటికే హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్తో చర్చించాను. జట్టుకు కావాల్సిన కాంబినేషన్ను ఎంపిక చేసేందుకు ఈ సిరీస్ను ఉపయోగించుకుంటాం. అలాగే ఈ సిరీస్ గెలవడం కూడా మాకు ముఖ్యమే.టీమ్ కాంబినేషన్లో భాగంగానే సంజూ శాంసన్, ఆవేశ్ ఖాన్, యశస్వి జైస్వాల్, కుల్దీప్ యాదవ్లకు అవకాశం ఇవ్వలేదు.'అని రోహిత్ శర్మ తెలిపాడు.

### కోహ్లిని గంభీర్ తిడితే తప్పేంటి?
## రోహిత్‌ని అవమానించారు



భారత్ అభిమానులే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఆస్ట్రేలియాలో దుర్భాషలాడారని మాజీ క్రికెటర్ ప్రవీణ్ కుమార్ తెలిపాడు. 2012లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు ఈ చేదు అనుభవం ఎదురైందని చెప్పాడు. 2017 నుంచి పోటీక్రికెట్కు దూరమైన ప్రవీణ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు."ఎవరితో నేను గొడవ పడలేదు. నేను, రోహిత్ శర్మ, మనోజ్ ముగ్గురం నెట్స్లో ఉన్నాం. అది మెల్బోర్న్అనుకుంటా. మనవాళ్లే మాతో దుర్భాషలాడారు. రోహిత్ శర్మను భారత్ అభిమానులే తిట్టారు. చాలాసేపు ఓపికగా ఉన్న రోహిత్ తర్వాత సహనం నశించి రియాక్ట్ అయ్యాడు. అతడికి మద్దతుగా నేను నిలిచాను. అయితే మన వాళ్లే మనల్ని అవమానించడం దారుణం" అని ప్రవీణ్ అన్నాడు. బాల్ టాంపరింగ్ గురించి ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ.. "అందరూ బాల్ టాంపరింగ్ చేస్తారు. కానీ పాకిస్థాన్ బౌలర్లు కొంచెం ఎక్కువగా చేస్తారని విన్నాను. అయితే ఇప్పుడు ప్రతి చోట కెమెరాలు ఉన్నాయి. కానీ గతంలో అలా లేదు. ప్రతిఒక్కరూ చేసేవారు. అయితే బంతిని స్క్రాచ్ చేసి ఎవరికైనా ఇస్తే.. దాన్ని ఉపయోగించి రివర్స్ స్వింగ్ చేసే సత్తా కూడా అవతలివాళ్లకి ఉండాలి" అని అన్నాడు.ఇంటర్వ్యూలో విరాట్ కోహ్లి-గౌతమ్ గంభీర్ గొడవ గురించి అడగ్గా ప్రవీణ్ ఇలా బదులిచ్చాడు. "విరాట్ కోహ్లి గొప్ప వ్యక్తి. పరుగులు ఎలా సాధించాలో అతడికి బాగా తెలుసు. అందుకే అంత ఉన్నత స్థాయికి చేరుకున్నాడు. మంచి డైట్తో శరీరాన్ని మెయింటైన్ చేస్తున్నాడు. కోహ్లి నాకు తమ్ముడు లాంటివాడు. గంభీర్ నాకంటే పెద్దవాడు. అన్నయ్య లాంటివాడు. తమ్ముడిని అన్నయ్య తిట్టడంలో తప్పులేదు. గంభీర్ పెద్దవాడు. కోహ్లిని తిట్టవచ్చు" అని ప్రవీణ్ పేర్కొన్నాడు.గత ఐపీఎల్ సీజన్లో కోహ్లి, గంభీర్ మధ్య గొడవైన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ ముగిసిన అనంతరం వాగ్వాదం జరిగింది. కాగా, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ అఫ్గానిస్థాన్తో టీ20 సిరీస్కు సన్నద్ధమవుతున్నారు. మొహాలి వేదికగా ఇవాళ రాత్రి 7 గంటలకు తొలి మ్యాచ్ జరగనుంది. వ్యక్తిగత కారణాలతో కోహ్లి మొదటి టీ20కి అందుబాటులో ఉండట్లేదని కోచ్ రాహుల్ ద్రవిడ్ తెలిపాడు. తన కూతురు వామిక పుట్టినరోజు కోసం కోహ్లికి జట్టుకు దూరమయ్యాడని నెట్టింట్లో చర్చ సాగుతోంది. దాదావు 14 నెలల తర్వాత రోహిత్, కోహ్లి తిరిగి టీ20 జట్టులోకి వచ్చిన సంగతి తెలిసిందే.

### ఐపీఎల్ 2024 వేలం తర్వాత
# పవర్‌ఫుల్‌గా లక్నో



ఐపీఎల్లోకి అడుగుపెడుతూనే సంచలనం సృష్టించిన నయా ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్.. గత రెండేళ్లుగా ఊరిస్తున్న టైటిల్పై కన్నేసింది. వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ చేరిన ఆ జట్టు.. అదృష్టం కలిసిరాక ఫైనల్ చేరలేకపోయింది. గత సీజన్లో కెప్టెన్ కేఎల్ రాహుల్ గాయంతో జట్టుకు దూరమవ్వడం విజయవకాశాలను దెబ్బతీసింది.ఈ క్రమంలోనే అప్కమింగ్ సీజన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ పకడ్బందీగా ప్రిపేర్ అవుతోంది. కోచ్, మెంటార్ను మార్చిన లక్నో.. దుబాయ్ వేదికగా జరిగిన మినీ వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను తీసుకొంది. భారత యువ పేసర్ శివమ్ మావి కోసం రూ. 6.40 కోట్లు ఖర్చు చేసిన లక్నో.. యువ ప్లేయర్ ఎమ్ సిద్దార్థ్ను రూ. 2.40 కోట్లకు తీసుకుంది. ఇంగ్లండ్ వెటరన్ పేసర్ డేవిడ్ విల్లేను రూ. 2 కోట్లకు కొనుగోలు చేసింది. కోర్టీమ్ మొత్తాన్ని రిటైన్ చేసుకున్న లక్నో బ్యాకప్ ప్లేయర్లను మాత్రమే వేలంలో కొనుగోలు చేసింది. ఆస్ట్రేలియా మాజీ హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్ పర్యవేక్షణలో ఐపీఎల్ 2024 ఆడనుంది. ఇక పేపర్ మీద టీమ్ కాంబినేషన్ అంతా బాగానే కనిపిస్తున్నా.. అసలు సమరంలో ఎంతవరకు సత్తా చూపిస్తుందో చూడాలి..! టీమ్ కాంబినేషన్..:గాయంతో గత సీజన్ మధ్యలోనే తప్పుకున్న కేఎల్ రాహుల్.. ప్రస్తుతం సూపర్ ఫామ్లో ఉన్నాడు. అయితే ప్రస్తుతం అతను టీమిండియాలో మిడిలార్డర్లో ఆడుతున్నాడు. ఈ పరిస్థితుల్లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున రాహుల్ ఓపెనింగ్ చేస్తాడా? లేదా? అనేది ప్రశ్నగా మారింది. అతను ఓపెనర్గా బరిలోకి దిగితే క్వింటన్ డికాక్తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభిస్తాడు. లేకుంటే రాజస్థాన్ రాయల్స్ నుంచి ట్రేడింగ్ చేసుకున్న దేవదత్ పడిక్కల్ ఓపెనింగ్ చేస్తాడు. అప్పుడు కేఎల్ రాహుల్ మిడిలార్డర్లో ఆడుతాడు.

నికోలస్ పూరన్, కృనాల్ పాండ్యా, మార్కస్ స్టోయినీస్, దీపక్ హుడా మిడిలార్డర్లో ఆడనుండగా.. శివమ్ మావి, మార్క్ వుడ్, మోహ్సిన్ ఖాన్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. రవి బిష్ణోయ్ స్పెషలిస్ట్ స్పిన్నర్గా బరిలోకి దిగనున్నాడు. దీపక్ హుడాకు యువ ప్లేయర్ ఆయూష్ బదోని నుంచి పోటీ ఎదురవ్వనుండగా.. మోహ్సిన్ ఖాన్కు యాశ్ ఠాకూర్తో పోటీ నెలకొంది.

**లక్నో సూపర్ జెయింట్స్ తుది జట్టు(అంచనా) :** కేఎల్ రాహుల్(కెప్టెన్), క్వింటన్ డికాక్, దేవదత్ పడిక్కల్, నికోలస్ పూరన్, కృనాల్ పాండ్యా, మార్కస్ స్టోయినీస్, దీపక్ హుడా, శివమ్ మావి, మార్క్ వుడ్, రవి బిష్ణోయ్, మోహ్సిన్ ఖాన్/యశ్ ఠాకూర్

వేలంలో లక్నో కొనుగోలు చేసిన ఆటగాళ్లు : అర్షిణి కులకర్ణి(రూ. 20 లక్షలు), శివమ్ మావి(రూ. 6.40 కోట్లు), ఎమ్ సిద్దార్థ్(రూ. 2.40 కోట్లు), అష్టన్ టర్నర్(రూ. కోటి), డేవిడ్ విల్లే(రూ. 2 కోట్లు), అర్షద్ ఖాన్(రూ.20 లక్షలు)

లక్నో సూపర్ జెయింట్స్ పూర్తి జట్టు: క్వింటన్ డికాక్, కేఎల్ రాహుల్, నికోలస్ పూరన్, దేవదత్ పడిక్కల్, ఆయూష్ బదోని, అష్టన్ టర్నర్, దీపక్ హుడా, గౌతమ్, కృనాల్ పాండ్యా, కైల్ మేయర్స్, మార్కస్ స్టోయినీస్, ప్రేరక్ మన్కడ్, యుధ్వీర్ సింగ్ చరక్, డేవిడ్ విల్లే, అర్షిన్ కులకర్ణి, అర్షద్ ఖాన్, మార్క్ వుడ్, మాయంక్ యాదవ్, మోహ్సిన్ ఖాన్, రవి బిష్ణోయ్, యశ్ ఠాకూర్, అమిత్ మిశ్రా, నవీన్ ఉల్ హక్, శివమ్ మావి, మణిమరన్ సిద్దార్థ్.

### నాకు దక్కని అవకాశం
## కోహ్లీ, రోహిత్‌లకు దక్కింది



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి టీ20 ఫార్మాట్లో రీఎంట్రీ ఇవ్వడం తనకేం ఆశ్చర్యం కలిగించలేదని సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ అన్నాడు. ఇలాంటి పరిస్థితుల్లోనే తనకు దక్కని అవకాశం కోహ్లి, రోహిత్లకు దక్కిందని తెలిపాడు. అనుభవం కలిగిన కోహ్లి, రోహిత్లను టీ20 జట్టులోకి తీసుకొని టీమిండియా మేనేజ్మెంట్ మంచి పనిచేసిందని అభిప్రాయపడ్డాడు.ప్రస్తుతం సౌతాఫ్రికా టీ20 లీగ్లో కామెంటేటర్గా వ్యవహరిస్తున్న ఏబీ డివిలియర్స్.. ప్రముఖ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20ల్లోకి రీఎంట్రీ ఇవ్వడం నాకేం ఆశ్చర్యం కలిగించలేదు. ఈ ఇద్దరూ మరో ప్రపంచకప్ ఆడుతున్నందుకు సంతోషంగా ఫీలవుతున్నాను. టీ20 ప్రపంచకప్ గెలవాలంటే అత్యుత్తమ జట్టుతోనే బరిలోకి దిగాలి. కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ నేపథ్యంలో వస్తున్న విమర్శలను నేను అర్థం చేసుకోగలను. ఈ ఇద్దరి రాకతో కొంతమంది యువకులకు అన్యాయం జరుగుతుంది. గత కొంత కాలంగా జట్టులో కొనసాగిన కుర్రాళ్లు అవకాశం కోల్పోతారు. కానీ అనుభవం కలిగిన ఆటగాళ్లతో జట్టుకు బలం పెరుగుతోంది.ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్ అవసరాన్ని 20 ఏళ్ల కుర్రాళ్లు కూడా అర్థం చేసుకోగలరు. నా కెరీర్లో ఇలాంటి పరిస్థితుల్లోనే నాకు అవకాశం దక్కలేదు. జట్టులోకి రీఎంట్రీ ఇచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కానీ విరాట్ కోహ్లీ, రోహిత్లకు ఛాన్స్ వచ్చింది. ఇది సరైన చర్యే కాకుండా తెలివైన నిర్ణయం కూడా. అనుభవం కలిగిన ఆటగాళ్లు జట్టులో ఉంటే గతంలో మాదిరే ప్రపంచకప్ విజయం కోసం ప్రయత్నిస్తారు.విరాట్ కోహ్లీ క్రికెట్తోనే పెరిగాడు. నా కెరీర్ను నేను ఇంకాస్త గొప్పగా ముగించాల్సింది.'అని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు.

# పండక్కి కిష్టయ్య వస్తున్నాడు.. బాక్సాఫీసు కొడుతున్నాడు



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్ తో హ్యాజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి అందించిన పాటలు చార్ట్ బస్టర్ గా అలరిస్తున్నాయి. ఈ చిత్రంలో ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తోంది. అల్లరి నరేష్, రాజ్ తరుణ్, రుక్సర్ ధిల్లాన్, మిర్నా మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మించారు. నా సామిరంగ సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నా సామిరంగ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. కింగ్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అక్కినేని అభిమానులకు నమస్కారం. సంక్రాంతి అంటే సినిమా పండగ. టీవీలు వచ్చినవుడు సినిమాలు ఇంక చూడరని అన్నారు. తర్వాత ఫోన్లు వచ్చాయి చూడరని అన్నారు. డీవీడీలు, డిజిటల్ వచ్చిన తర్వాత చూడరని అన్నారు. కానీ ప్రేక్షకులు సినిమాలు చూస్తూనే వున్నారు. ఓటీటీ వచ్చిన తర్వాత చూడరు అన్నారు. కానీ చూస్తూనే వున్నారు. కోవిడ్ తర్వాత కూడా సినిమాలు చూస్తూనే వున్నారు. పండగ రోజున సినిమా చూడటం అనేది ఆనవాయితీ. నాలుగు సినిమాలు వచ్చినా చూస్తారు. మన తెలుగువారికి సంక్రాంతి అంటే సినిమా పండగ. ఈ సంక్రాంతి నాలుగు సినిమాలు వస్తున్నాయి. పరిశ్రమలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని గుంటూరుకారంతో వస్తున్న మహేష్ బాబుకి ఆల్ ది బెస్ట్ చెబుతున్నాను. బాల నటుడిగా తేజని చూశాను. ఇప్పుడు తను హీరోగా హను-మాన్ అనే సినిమాతో వస్తున్నాడు. తనకి ఆల్ ది బెస్ట్. మా వెంకీ 75వ చిత్రంగా సైంధవ్ తో వస్తున్నారు. తనకి ఆల్ ది బెస్ట్. మేము నా సామిరంగతో వస్తున్నాం. మేము ఇచ్చే సినిమా మీకు నచ్చితే ఎంత ఆదరిస్తారో అలా రెండు పండగలు చూశాం. మీకు సినిమా నచ్చుతుంది. ఈ పండక్కి కూడా అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను. సెప్టెంబర్ 20నాన్న గారి వుట్టిన రోజున ఆయనకి వందేళ్ళు వచ్చిన రోజున ఆయన విగ్రహం ఆవిష్కరించినవుడు ఆయనకి నమస్కరించుకునప్పుడు ఆయన నా మనసులో చెప్పిన మాట వెళ్లి సినిమా చేయ్.. నా సామిరంగ అన్నారు. ఆయన చెప్పిన ధైర్యంతో సినిమాని పూర్తి చేశాం. ఈ టీం గురించి, వాళ్ళు పడిన కష్టం గురించి ఇప్పుడు చెప్పను.. సక్సెస్ మీట్ లో చెప్తాను. మూడు నెలల్లో సినిమా ఎలా తీయొచ్చు అనేది ఒక పుస్తకం కూడా రాసిస్తాం. సినిమా విడుదల సందర్భంగా అక్కినేని అభిమానులకు ఒక మాట చెప్పాలి. ఈసారి పండక్కి కిష్టయ్య వస్తున్నాడు.. బాక్సాఫీసు కొడుతున్నాడు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సైంధవ్ న్యూ ఏజ్ యాక్షన్, ఎమోషన్స్‌తో ప్రేక్షకులని అలరిస్తుంది

విక్టరీ వెంకటేష్ 75 మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ సైంధవ్. వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల వస్తోంది. నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం జనవరి 13న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో విక్టరీ వెంకటేష్ విలేకర్ల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.



నాకు ఆ ఒత్తిడి ఏమీ లేదు. 75 అనేది నెంబర్ మాత్రమే. అయితే ఒక కెరీర్‌లో 50, 75, 100 నెంబర్స్ సహజంగానే ఒక మైల్ స్టోన్ లా అనుకోవచ్చు. నా వరకూ.. ఆ సమయానికి వచ్చింది నిజాయితీగా చేయాలని ప్రయత్నిస్తాను. ప్రతి సినిమా ప్రత్యేకమే. ప్రతి సినిమాకి కష్టపడి పని చేయాలి. ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. చాలా బ్యుటీఫుల్ డాటర్ సెంటి మెంట్ వుంది. రెగ్యులర్‌గా కాకుండా కథకు అవసరమైయ్యే ఎమోషనల్ యాక్షన్ సీక్వెన్స్ లు వున్నాయి. యాక్షన్ చాలా నేచురల్ గా వుంది. చాలా ఫాస్ట్ పేస్డ్ మూవీ ఇది. ఇది నాకు ఒక డిఫరెంట్ బ్యాక్ డ్రాప్ మూవీ అవుతుందనిపించింది. దర్శకుడు శైలేష్ కొలను వర్క్ చేయడం చాలా మంచి అనుభూతి. పిల్లలతో కలసి పని చేయడం నాకు చాలా ఇష్టం. బేబీ సారాలో స్పార్క్ వుంది. అద్భుతంగా నటించింది. దర్శకుడు శైలేష్ చాలా మంచి కథతో వచ్చారు. ఒకసారి ప్రాజెక్ట్ లోకి అడుగుపెట్టిన తర్వాత ఒక అసిస్టెంట్ డైరెక్టర్ గా టీంతో కలసిపోతాను. సాధారణమైన చర్చలు సహజంగానే జరుగుతుంటాయి. ఎక్కడైనా మెరుగుపరిచే అవకాశం వుందనిపిస్తే చెబుతాను. నా దృష్టి మాత్రం నటనపైనే వుంటుంది. సైంధవ్ చాలా మంచి కథ. స్టోరీ నడిచే విధానం చాలా కొత్తగా వుంటుంది. క్లైమాక్స్ ని ఎక్స్ ట్రార్డినరీ గా డిజైన్ చేశారు. హైలీ ఎమోషనల్ గా వుంటుంది. యాక్షన్ సీక్వెన్స్ లని కూడా చాలా బాగా డిజైన్ చేశారు. ఇవన్నీ ఒక కొత్తదనం తీసుకొచ్చాయి. నాకు సహజంగానే సౌండ్ వింటే కాళ్ళు ఆడుతాయి. సడన్‌గా వాసు పాట వేసేసరికి అలా వచ్చేసింది. ఆ బీట్ అలాంటిది (నవ్వుతూ) ధర్మచక్రం పోలికలు ఉండవు రెండూ కంప్లీట్గా డిఫరెంట్. నవాజుద్దీన్ సిద్ధిఖి గారితో పని చేయడం చాలా మంచి అనుభూతి. ఆయన ఎక్స్ ట్రార్డినరీ యాక్టర్. గ్యాంగ్స్ అఫ్ వాసేపూర్ నుంచి ఆయన ప్రయాణం చాలా విలక్షణంగా సాగుతోంది. సైంధవ్ లో చాలా క్రేజీ రోల్ చేశారు.

## హను-మాన్.. గర్వంగా చెప్పుకునే సినిమా అవుతుంది

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జ కథానాయకుడిగా నటించిన



ఈ మాగ్నమ్ ఓపస్ టీజర్, పాటలు, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. హను-మాన్ సంక్రాంతి కానుకగా జనవరి 12 ప్రపంచ వ్యాప్తంగా చాలా గ్రాండ్‌గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. తేజ నాకంటే సీనియర్. తనకి యాక్టింగ్ నేర్పించాల్సిన అవసరం లేదు.(నవ్వుతూ) అయితే హనుమాన్ కోసం తేజని మేకోవర్ చేయించాను. జాంబీరెడ్డిలో సిటీ బాయ్ లా కనిపిస్తాడు. ఇందులో పల్లెటూరి కుర్రాడిలా కనిపిస్తాడు. మేకోవర్ సెట్ అయిన తర్వాత మళ్ళీ వెనక్కితిరిగి చూడలేదు. ఈ సినిమా కోసం తేజ చాలా కష్టప డ్డాడు. ఇది పూర్తయ్యే వరకూ మరో సినిమా ఒప్పుకోలేదు.

## ఫిబ్రవరి 2న హ్యాపీ ఎండింగ్



చెప్పాలని ఉంది, అలాంటి సిత్రాలు, శాకుంతలం వంటి సినిమాలతో టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు యష్ పూరి. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్. ఈ చిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రాన్ని హమ్స టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్ గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రివీల్ చేసిన పోస్టర్ ఇంట్రెస్టింగ్ గా ఉండి ఆకట్టుకుంటోంది. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచి ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన లిరికల్ సాంగ్స్ 'ఓరి పిల్లగాడ...', 'నగుమోము...' ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఒక డిఫరెంట్ లవ్ స్టోరీగా హ్యాపీ ఎండింగ్ సినిమా థియేటర్స్ లోకి వచ్చేందుకు రెడీ అవుతోంది.

## మిస్ పర్ఫెక్ట్ టీజర్



ఇటీవల ఎన్నో సూపర్ హిట్ వెబ్ సిరీస్ లు అందించి ఓటీటీ లవర్స్ కు ఫేవరేట్ గా మారిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్..మిస్ పర్ఫెక్ట్ అనే మరో సరికొత్త సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇవాళ ఈ వెబ్ సిరీస్ టీజర్ ను రిలీజ్ చేశారు. మిస్ పర్ఫెక్ట్ టీజర్ చూస్తే.. తను చేసే ప్రతి పనిలో, తన చుట్టూ ఉన్న ప్రతి విషయంలో పర్ఫెక్షన్ కోరుకునే యువతిగా లావణ్య కనిపించింది. ఆమె పొరుగింట్లో ఉండే కుర్రాడు అభిజీత్ కూడా ఇలాగే ప్రతి పని పర్ఫెక్ట్ గా చేయాలనుకుంటాడు. వీళ్లిద్దరి ఫ్యామిలీ మెంబర్స్, ఫ్రెండ్స్ చుట్టూ అల్లుకున్న హిలేరియస్ ఎంటర్ టైనింగ్ కథే మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్ అని టీజర్ తో తెలుస్తోంది. త్వరలో డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది.

## ఆరంభం ఫస్ట్ లుక్ పోస్టర్



మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇవాళ రిలీజ్ చేశారు. జైలు నిర్బంధం నుంచి తప్పించుకున్న సాహసం గల ఒక యువకుడి కథే ఆరంభం. అన్యాయంగా అతన్ని ఎందుకు జైల్లో బంధించారు, ఈ కుట్ర వెనక ఉన్నది ఎవరు, ఈ నిర్బంధం నుంచి ఆ యువకుడు ఎలా తప్పించుకున్నాడు అనే అంశాలతో ఆసక్తి కరంగా ఆరంభం సినిమా రూపొందుతోంది. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు.

## రామ్ ట్రైలర్

దేశభక్తిని చాటి చెప్పే చిత్రంగా రామ్ రాబోతోంది. దీపిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై ఓఎస్ఎం విజన్తో కలిసి ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమాను రూపొందించారు. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా అరంగేట్రం చేస్తు న్నారు. ఆయనే ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ కూడా అందించారు. దీపికాంజలి వడ్లమాని నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో సూర్య అయ్యలసోమయజుల హీరోగా పరిచయం కానున్నారు. ధన్యా బాలకృష్ణ హీరోయిన్గా నటించారు. ఇప్పటికే చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్లు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. రీసెంట్గా రాహుల్ సిప్లిగంజ్ పాడిన దేశ భక్తి గీతం, మనతోని కాదురా భై అంటూ సాగే రొమాంటిక్ పాటలు అంద రినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ను విడుదల చేశారు. శైలేష్ కొలను



విడుదల చేసిన ఈ ట్రైలర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. జీవితం అనేది ఒక యుద్ధం.. చుట్టూ మనుషులు ఉన్నా లేకపోయినా.. నీ పోరాటం నువ్వే చేయాలి.. ఆ పోరాటంలో నా రామ్ గెలుస్తాడని నాకు నమ్మకం ఉంది.. గెలుస్తావ్ కదా? అంటూ తండ్రి చెప్పే మాటలతో ట్రైలర్ అద్భుతంగా ఓపెన్ అయింది. ఈ 60 ఏళ్ల స్వాతంత్ర్యం ప్రజలది కాదు.. అధికారులది కాదు.. రాజకీయ నాయుకులది మాత్రమే.. మీరు అప్పుడూ బానిసలే.. ఇప్పుడూ బానిసలే.. ఎప్పుడూ బానిసలే అంటూ శుభలేఖ సుధాకర్ గారు చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఇలా సినిమాలో దేశ భక్తిని చాటే ఎన్నో డైలాగ్స్ ఉన్నాయని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. కళ్ళలో త్రివర్ణ పతాకాన్ని చూపించే షాట్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. ఈ ట్రైలర్ని చూస్తున్నంతసేపు సినిమా చూడాలని ఆసక్తిని రేకెత్తించేలా ఉంది.










PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.